ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003.

ఉదయం ★ ★ Regd: A-389.

ఆంధ్రభూమి చందా రేట్లు

| | పోస్టుద్వారా | వికంగా |
|---|---|---|
| సవత్సరానికి | రు. 28-00 | రు 23-00 |
| అర్ధ సవత్సరానికి | రు 15-00 | రు 12-00 |
| మూడు నెలలకు | రు. 8-00 | రు. 6-25 |
| నెలకు | రు 2-85 | రు. 2-25 |

# ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

(10401)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| క్యాబినెట్ 99 అం॥ వరకు కంట్రాక్టు | కాలం అం॥ 18 | 4-00 |
| 100 అం. 12 నెలలు | " | 3 00 |
| కంపెనీలు పెండరు కోరు నోటీసులు | " | 6 00 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు | " | 4-00 |

సంపుటి: 2 సంచిక: 311 ★ సికిందరాబాద్, 27-8-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

# యూనివర్సిటీలో ప్రవేశానికి సంకుచిత తత్వాలు అడ్డంకి కారాదు

## జాతీయసమైక్యతా వ్యవహారాల జోనల్ కౌన్సిళ్ళ కమిటీ స్పష్టీకరణ: ఆంక్షల తొలగింపునకై పరిశీలక బృందాన్ని నియమించాలని సిఫార్సు

చిత్తూరు ఉపఎన్నిక

### ఇంతవరకు శ్రీ రంగాకు 970 ఓట్ల మెజారిటీ

మిగతా ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలలో నేడే లెక్కింపు

చిత్తూరు. ఆగస్టు 26 (పి టి ఐ.)

చిత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో నిన్నటి ఉపఎన్నికలలో పోలైన ఓట్లలో నేడు లెక్కించినంత వరకు స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ యన్. జి. రంగాకు 970 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విశ్వనాథ రెడ్డికన్నా అధికంగా వచ్చినవి. పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గంలో పోలైన ఓట్ల లెక్కింపు మాత్రమే నేడు జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థికి 19 518 ఓట్లు శ్రీ రంగాకు 20.488 ఓట్లు లభించాయి. వెల్లనిట్టు 1584.

చిత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో వర్గంలోని ఏడు అసెంబ్లీనియోజక వర్గాలలో ఒక దానిలో పోలైన ఓట్ల లెక్కింపు నేడు జరిగింది మిగిలిన ఆరునియోజకవర్గాల ఓట్లలెక్కింపు రేపు ప్రాంగంభ మౌతుంది.

పలమనేరు అసెంబ్లీ నియోజక వర్గంలో తృతీయ సాధారణ ఎన్నికలలో ఇండిపెండెంటు అభ్యర్థి గెలుపొందారు.

## చిన్న తరగతుల నుంచే ఇంగ్లీషు, హిందీ భాషలు బోధించాలని సలహా

బొంబాయి. ఆగస్టు 26 [పి టి ఐ]

జననం, లేక నివాస స్థలం కులం లేక మతం ప్రాతిపదికపై ఏ విద్యార్థికి దేశంలోని ఏ విశ్వవిద్యాలయంలోను ప్రవేశాన్ని నిరాకరించలేదని జాతీయ సమైక్యతా సాధనపై జోనల్ కౌన్సిళ్ళ కమిటీ సమావేశం నేడు నిస్సందేహంగా ప్రకటించింది.

కేంద్రహోం మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ఐదు జనరల్ కౌన్సిళ్ళ ఉపాధ్యక్షులతో కూడిన ఈ కమిటి ఈ సమస్యపై నేడు మధ్యాహ్నం నాలుగు గంటలపేపు జరిగిన సమావేశం చర్చించిన విమ్మట విద్యా సంస్థలలోని ప్రవేశానికి నివాసస్థలం ప్రాతిపదికపై వర్తించిన అవరోధాలను తొలగించే మార్గాన్ని రూపొందించే నిమిత్తం ఐదుగురు సభ్యులతో పరిశీలక బృందాన్ని నియమించాలని సిఫార్సు చేసింది.

వివిధ రాష్ట్రాలలో భాషా తదితర అల్పసంఖ్యాక వర్గాలకు కల్పించిన రక్షణలను పరిశీలించి సూచనలు చేయవలసిన పని ఇప్పటికన్నా చిన్న వయసు నుంచే ఇంగ్లీషు హిందీ భాషలలో బోధన ప్రారంభించాలని సూచించింది.

ఇంగ్లీషును ప్రమత మూడవతరగతి నుంచి మధ్యప్రదేశ్ పశ్చిమబెంగాల్ నుడిపూర్. కేరళ రాష్ట్రాలలోను నాలుగవ తరగతినుంచి అస్సాం, త్రిపురలలోను ఐదవతరగతినుంచి మద్రాస్ మహారాష్ట్ర మైసూరు ఢిల్లీలలోను. 6వ తరగతినుంచి ఆంధ్రప్రదేశ్ బీహార్. జమ్ము కాశ్మీర్. ఒరిస్సా. పంజాబ్ లలోను 8 వ తరగతి నుంచి గుజరాత్ రాష్ట్రాలలోను బోధన ప్రారంభించడం జరుగుతున్నట్టు కమిటీకి నివేదించబడింది.

అల్పసంఖ్యాక వర్గాలకు వారి మాతృభాషలోనే విద్యాబోధనచేస్తున్న ప్రాథమిక పాఠశాలల సంఖ్య గత రెండు సంవత్సరాలలో ఇనుమడించిందనీ ఈ స్కూళ్ళలో చదువుకునేవారి సంఖ్య పెరిగిందని కూడా కమిటీకి నివేదించబడినది

సెకండరీ స్థాయిలో అల్పసంఖ్యా వర్గాలకువారి మాతృభాషలో విద్యాబోధన సౌకర్యం ఇంకా కల్పించని రాష్ట్రాలు త్వరలో అలాచేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈవిషయంలో ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలని పెక్కురాష్ట్రాలు కిత్రటికే అమలు జరిపాయనే విషయం కమిటి గమనించింది

మాతృభాషలలో అల్పసంఖ్యాక వర్గాలకు విద్యా గరపుతున్న పాఠశాలకు అనుబంధ సౌకర్యాలు తగినట్టుగానే ఉన్నాయన్ని అన్ని రాష్ట్రప్రభుత్వాలు తెలిపినట్టుగా కమిటికి నివేదించబడినది

ప్రస్తుతం ఉత్తర పశ్చిమోత్తరాలకు ప్రచార కార్యక్రమాలపేపు ఇప్పటికే పెక్కురాష్ట్రాలు అల్పసంఖ్యాక వర్గాల భాషలను వాడుచున్నాయి. మిగిలిన రాష్ట్రాలు ఈ విషయంలో తగుచర్యలు గైకొనటానికిముందు 1961 జనాభా లెక్కల గణాంక వివరాలకు ఎదురు చూస్తున్నవి.

పెక్కు రాష్ట్రాలిప్పటికే ప్రధాన చట్టాలు నియమావళుల పరాంపాన్ని అల్పసంఖ్యాక వర్గాల భాషలలో ప్రచురించాయి. పెక్కు రాష్ట్రాలు ఇందునిమిత్తం అనువాదశాఖలను నెలకొల్పినవి

స్థానిక భాషలలో పరీక్షను నియామక శాఖలలోశాక అటు పిమ్మటనే జరిపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది నియామకానికి సంబంధించిన నిబంధనలను సవరించేందుకై చర్యలు గైకొన్నట్టు 14 రాష్ట్ర ప్రభుత్వాలు నివేదించాయి.

రాష్ట్ర సర్వీస్ కమిషను ఇప్పటికి పరీక్షలను ఇంగ్లీషులోనే జరుపుతూ కోరిన అభ్యర్థులు హిందీలో సమాధానాలు వ్రాసే సౌకర్యాన్ని కల్పించాయి

వివిధ యూనివర్సిటీల డిప్లొమాలను డిగ్రీలను గుర్తించే విషయంలో పూర్వపు సిఫార్సులను ఇంతవరకు అమలు జరపని రాష్ట్రాలిమా ఈ విషయంలో తగు చర్యలు గైకొనవలసిందిగా కోరాలని కమిటీ నిర్ణయించింది

జాతీయ సమైక్యతా లక్ష్య సాధనకు తగు చర్యలను రూపొందించే నిమిత్తం రాష్ట్ర ప్రచార శాఖల డైరెక్టర్లు, సమాచార శాఖ ఉద్యోగుల సదస్సును ఏర్పాటు చేయాలని కూడా కమిటీ సిఫార్సు చేసింది.

## ఉధాంట్ పథకానికి అదౌలా అంగీకారం

లియోపాల్డ్‌విల్ ఆగస్టు 26 (రాయిటర్)

కాంగో వివాద పరిష్కారానికి ఫెడరల్ రాజ్యాంగాన్ని రూపొందించడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మాంచించిన పథకంతో తాను ఏకీభవించానని కాంగో ప్రధాని సిరిల్లా అదౌలా గతరాత్రి అన్నారు.

గత రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కాటాంగాతో ఉన్నవివాద పరిష్కారానికి అవసర మయితే సర్వ విధాలూ తాను పరిశీలించాలని అభిలషిస్తున్నట్టు ఆయన అన్నారు.

దేశ సార్వభౌమ్యాధికారానికి భిన్నోదకాలిచ్చే ఉద్దేశ్యం తనకు లేదని ఆయన అన్నారు.

కాంగో సమస్య ఇద్దరువ్యక్తులమధ్య ఉన్నతగాదానేనానీలేకఆర్థిక వివాదం కాని కాదని ఆయన అన్నారు.

ఉన్నత జీవనాన్ని కొనసాగించాలనే కోటి నలభై లక్షల ప్రజల అభీష్టానికి సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు.

ఫెడరల్ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం ముసాయదా పథకాన్ని రూపొందిస్తున్నదని ఆయన అన్నారు.

వచ్చే నెలలో పార్లమెంటు సమావేశం జరగనున్నదని. ఆ సమయంలో ఈ పథకాన్ని పార్లమెంటుకు సమర్పించడం జరుగుతుందనీ ఆయన అన్నారు.

## అవతరించక ముందే పాక్ ముస్లింలీగ్‌లో పెత్తనానికైకుమ్ములాట

కరాచీ ఆగస్టు 26 (పి. టి. ఐ.)

ప్రభుత్వ ప్రోత్సాహపోషణతోపునరుజ్జీవనమవుతున్న ముస్లిం లీగ్ పాకిస్తాన్ లో ప్రధాన రాజకీయ పక్షం కాగలదనటంలో సందేహం లేదుకాని వచ్చేనెల 4వ తేదీన జరిగే ప్రారంభ సమావేశంలోనే పార్టీపై ఆధిపత్యానికై ప్రస్తుతం అధికారంలో ఉన్న వర్గానికి తది తరులకు కుమ్ములాటకు కూడా వాంధిశాగలదని అభిజ్ఞ రాజకీయ పరిశీలకులుదోకరు పేర్కొన్నారు.

పార్టి నియమావళిని ఆమూలాగ్రం సవరించాలని కోరుతున్న పునరుద్ధరణ వాదులను మంత్రివర్గ ముఖ్య వ్యక్తిరే కిస్తున్నది.

ఇక ప్రభుత్వ వైఖరి అమెరికన్ పార్టీల సరళి నియామావళిని అన్వయింపచేసుకోవాలంటు కేంద్రమంత్రి ఎజబుల్ ఖాదర్ చేసిన సూచనలో వ్యక్తమౌతున్నది

పాకిస్తాన్ రాజ్యాంగం అధ్యక్ష పరిపాలనకు సిద్ధపిస్తున్నది గనుక అమెరికన్ పార్టీల సరళి నియమావళినే స్వీకరించటం సముచితమని ఫజబుల్ ఖాదర్ గత శుక్రవారనాడు లాహోర్ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

అత్యంత క్లిష్టమైన అమెరికన్ సరళి పాకిస్తాన్ పరిస్థితికి తీసినది కాదంటూ పై సూచనను జాహోర్లాటంగా వ్యతిరేకిస్తూ ప్రకటన చేయటంతో అధికార వర్గం ప్రతిపాదనను లీగ్ లోనిఒకముఖ్య వర్గంమే ప్రతిఘటించడం తధ్యమని తేలుతున్నది

## నాగార్జున సాగర్ నిర్మాణం జాగుకు కేంద్రమే కారణం

### అదనులో సహాయం అందచేయటంలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ సలహాదారు శ్రీ వెంకటకృష్ణయ్యర్ వివరణ

హైదరాబాదు. ఆగస్టు 26

కేంద్రప్రభుత్వ సహాయం సగినంతగా లేనందున నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపూర్తి ఆలస్యం జాగుతున్నదని ఆంధ్రప్రభుత్వ నీటివనరుల సలహాదారుడు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ నిన్న పత్రికా విలేఖరులతో అన్నారు.

కేంద్రం సంవత్సరానికి 20 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయగలదనే భావంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం 1965 నాటికి పూర్తి కాగలదని భావించామని కాని 10 కోట్ల రూపాయల ధనాన్ని మాత్రమే కేంద్రం యిస్తున్నదని నిర్మాణం 1971-72 నాటికి గాని పూర్తవదని కూడా ఆయన తెలిపారు

## కాలింపాంగ్ రోడ్లకు గండ్లు

కాలింపాంగ్. ఆగస్టు 26 (పి టి ఐ.)

ఎడతెరపిలేని వర్షాల ఫలితంగా మిరిక్ తాదేశంలో కలిపే కాలింపాంగ్ రోడ్ నిన్నటికి పెక్కుచోట గండ్లుపడ్డట్టు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది

## రష్యాచే రెండు అణ్వస్త్ర పరీక్షలు

వాషింగ్టన్ ఆగస్టు 26 [రాయిటర్]

సోవియట్ యూనియన్ నిన్న వాతావరణ లో రెండు అణ్వస్త్ర ప్రయోగాలు జరిపింది

ఈ అణ్వస్త్రాలలో ఒకటి అనేక మెగాటన్నుల శక్తితో ఆర్కిటిక్ లోని నోవాయా జెమ్లియా ప్రాంతంలో ప్రయోగించారని మరొక అణ్వస్త్ర ప్రయోగం మధ్య సైబీరియా సెమిపాలాటిన్స్క్ ప్రయోగస్థానంవద్ద జరిపారని అణుశక్తి సంఘం ఇక్కడ ప్రకటించింది.

## దేవయ్యా...

"తాత పాలు కల్తీ తండ్రివల్లకాదు, దొంగమందువల్లకాదు; తనని సుత్రం వండెంలో గెలిపింది"

## ఆల్జీర్స్‌నుంచి బెన్ బెల్లా నిష్క్రమణ

ఆల్జీర్స్. ఆగస్టు 26 (ఎ. పి.)

రాజకీయ మండలి నాయకుడు బెన్ బెల్లా ఓరాన్‌కు వెళ్ళినట్టు గెరిలా దళాల ఆధీనంలో ఉన్న ఆల్జీర్స్ రేడియో నేడు ప్రకటించింది.

సంప్రదింపులకై తన అంగరక్షకుడు మేజర్ హాజ్జి బెన్ బెల్లాతోపాటు వెళినట్లు మాత్రమే ఈ రేడియో ప్రకటించింది.

## ప్రజాప్రతినిధులలో ఆత్మ సంయమనం అత్యంత ప్రధానం

### రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

న్యూఢిల్లీ. ఆగస్టు 26 [పి టి ఐ]

దేశంలోని వివిధ శాసన సభలలో నానాటికి ఎక్కువగానంభవిస్తున్న క్రమశిక్షణా రహిత సంఘటనలపట్ల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు తమ ఆందోళనను వ్యక్తంచేశారు

ప్రజాప్రతినిధులలో ఇతోధిక క్రమశిక్షణ అత్యావశ్యకమని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యంలో పౌరుడే సార్వభౌముడూ పరిపాలకుడు కూడానని అందుచేత అతడే రంగంలో కృషిసల్పుతున్నప్పటికీ ఆత్మసంయమనం ప్రదర్శించాలని డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధించారు.

స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ చలపతి గిరిహాన్ని 1920 దశాబ్ది కాలంలో స్వరాజ్య పార్టీ నాయకుడుగా ఆయన నిపనించిన వెస్టర్న్ కోర్స్‌లో నేడు రాష్ట్రపతి ఆవిష్కరించారు

సహనం పార్లమెంటరీ జాతిత్వం విషయంలో స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ నెలకొల్పిన మహా తరహా సంప్రదాయాలను ప్రస్తావిస్తూ నేడు వివిధ రాష్ట్రాల శాసన సభలలో క్రమక్రమంగా సంభవిస్తున్న క్రమశిక్షణారాహిత్య ఉదంతాల వల్ల శాసన సభ్యులలో క్రమశిక్షణా నేడె లేనా అవసరమని తెలుస్తున్నదని ఆయన అన్నారు.

"మనం మన పట్ల అసహనాన్ని మెలగినా ఇతరుల పట్ల సహనాన్ని ప్రదర్శించాలి" అని ఆయన అన్నారు.

వి గిరి హా ఆవిష్కరణోత్సవానికి హాజరైన వారిలో ప్రధాని నెహ్రూ ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ ముఖ్యులు.

స్వర్గీయ మోతీలాల్ సహనాన "మా నెహ్రూ కుటుంబీకులలో కడపటి నెమ్మటి లోటుమిగిలిఉన్నదని తరహా మేము ఒటమిని అంగీకరించలేం మని స్వాతంత్ర్యపోరాటంలో [illegible] అంగీకరించలేమని అన్నట్టుగా పేర్కొంటూ ఆమహనీయుడు నెలకొల్పిన త్యాగం దేశభక్తి అనే ఉదాత్త ఆదర్శాలను అనుసరించవలసిందిగా డా॥ రాధాకృష్ణ ఉద్బోధించారు

"దేశంలోని విచ్ఛిన్నకర శక్తులు పోకడలు తలెత్తటం గోదరించి వెన్నుడల్లాతమకు వ్యధ కలుగుతుందని దానికి కారణంగా కొన్ని సార్లు కులం, మరికొన్నిసార్లు మతం పేర్కొంటూ ఉంటారని మనం ఇతరులను ద్వేషించి కొనేదేది మత కాదు సహన అసహనాలు ప్రవృత్తి అనేవే వాటి విశ్వాసానికి మూలాధారం" అని ఆయన వివరించారు.

ఆర్థిక వ్యత్యాసాలను తొలగించ [illegible] అవశ్యకతను పేర్కొంటూ [illegible] పేదలకు నడుము నేడున్న [illegible] రూపుమాసి పోవాలనీ ఈ విషయంలో మనం సాధించే విజయంపైననే ప్రపంచం మనపై చెప్పే తీర్పు ఆధారపడి ఉన్నది. [illegible] అని అన్నారు

### "జాతికి సర్వస్వాన్ని ధారపోసిన త్యాగి"

స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ జాతికోసం తన ధనాన్ని సర్వస్వాన్ని ధారపోశారని అటూ ప్రధాని నెహ్రూవైపు చూపుతూ "మనజవహర్ లాల్ స్వర్గీయ మోతీలాల్ ఈ దేశానికి సమర్పించిన కానుక లన్నిటిలోకి మహా తరమైనదని రాజకుమారిఅమృత్ కౌర్ అనగా సభలోని వారంతా హర్షధ్వానాలు చేసారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో జాతీయ సమైక్యతా కేంద్రాలను నెలకొల్పాలని హైదరాబాద్ లో ఇప్పటికే ఆటువంటి కేంద్ర స్థాపితమైనదనీ మరి పెక్కింటికి నెలకొల్పాలని ఆమె సూచించారు.

ఈ సందర్భం నిమిత్తం ప్రత్యేకంగా రచించిన కవితను సుప్రసిద్ధ కవులైన సాగర్ నిజామి రామధారి సింహ "దినకర్" గానంచేసారు.

## భారత సైనికులు చైనా గస్తీ దళాలపై కాల్పులు జరిపారట

### పెకింగ్ రేడియో తాజా ఆరోపణ

టోక్యో. ఆగస్టు 26

భారత దళాలు చైనా గస్తీ సైనికులపై కాల్పులు జరిపి సరిహద్దు పరిస్థితిని మరింత విషమింప చేసారని పెకింగ్ రేడియో నేడు ఆరోపించింది.

ఈనెల 21 22 23 తేదీలలోగాల్వాన్ లోయలో భారత దళాలు చైనా భూభాగాన్ని అతిక్రమించి కాల్పులు జరిపినవని పెకింగ్ రేడియో ఆరోపించింది

### నవచైనా వార్తాసంస్థ ప్రకటన

హాంగ్ కాంగ్. ఆగస్టు 26 రాయిటర్

నవచైనా వార్తాసంస్థ ఒక ప్రకటన జారీచేసూ భారత సైనికదళాలు చైనా భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి భారత చైనా సరిహద్దు పై నవున్న చైనీయుల చౌకలపై కాల్పులు జరిపాయని ఆరోపించింది.

గత వారంరోజులలో భారత సైనికదళాలు గాల్వాన్ నదిలోయలోను పాంగాంగ్ సరస్సు ప్రాంతంలోను చైనా స్థావరాలపైన అనేకసార్లు కాల్పులు సాగించాయని చైనావార్తా సంస్థ పేర్కొంటున్నది.

ఆగస్టు 22ని భారత సైన్యాలు గాల్వాన్ లోయలోని చైనా స్థావరానికి 220 గజాల దూరంలోనికి వచ్చాయని పాంగాంగ్ సరస్సు దక్షిణ తీరాన మరొక చైనా స్థావరానికి సరఫరా రాకపోకలను నిలిపి వేశారని ఆప్రకటన అంటున్నది.

భారత సైన్యాలు ముందుకు కదలటంవల్ల పరిస్థితి చెడిపోయిందని కూడా ప్రకటన తెలుపుతున్నది.

నవచైనా వార్తా సంస్థ భారత సైన్యాలు ముందుకు సాగిన సంఘటన వివరాలని క్రింది విధంగా తెలుపుతున్నది.

"గాల్వాన్ నదీ లోయలోని చైనా ప్రాంతంలోకి భారత సైన్యాలు ఆగస్టు 21 ఉదయం చొచ్చుకొని వచ్చి చైనా సరిహద్దు కాపలా గార్డులపైన రెండు కాల్పులు జరిపాయి.

ఆగస్టు 22 సాయంత్రం నలుగురు భారత సైనికులు చైనా స్థావరానికి 220 గజాల సమీపానికి వచ్చి రెండు కాల్పులు జరిపారు

ఆగస్టు 23 మధ్యాహ్నం పాంగాంగ్ సరస్సులో రెండు మోటారులోట్లపైన భారతసైనిక దళాలు గస్తీ తిరుగుతూ తొమ్మిది కాల్పులు జరిపారు.

మరుసటిరోజు మధ్యాహ్నం 30మంది భారత సైనికులు చైనా ప్రాంతంలోకి చొచ్చుకొనివచ్చి చైనా స్థావరానికి 450 గజాలు ముందుకువచ్చి గుంతలు తవ్వుకొని వాటిలో కూర్చున్నారు

## కర్ణుక ధీనసిధిల్లీవర్గాల ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (యు యన్. ఐ.)

గాల్వాన్ లోయ, పాంగాంగ్ సరస్సుప్రాంతాలలో చైనా భూభాగాన్ని అతిక్రమించి చైనా సైనిక స్థావరాలపై భారతదళాలు కాల్పులు జరిపారనే పెకింగ్ తాజా ఆరోపణను భారత అధికారవర్గాలు నేడు ఇక్కడఖండించాయి.

గత వారంరోజులలోనూ చైనా స్థావరాలపై భారత దళాలు పెక్కుసార్లు కాల్పులు జరిపాయని ఆరోపించడంలో వాస్తవం లేదని అధికార ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు. లడఖ్ సరిహద్దువద్ద పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉన్నప్పటికీ భారత స్థావరాలపై చైనీయులు కాల్పులు మళ్ళీ జరపలేదని కూడా ఈ ప్రతినిధి తెలిపారు.

### అనీయా క్రీడోత్సవాల స్కోర్ బోర్డ్

| దేశం | పాయింట్లు |
|---|---|
| జపాన్ | 149 |
| ఇండోనేషియా | 67 |
| ఇండియా | 29 |
| ఫిలిప్పైనులు | 28 |
| థాయ్‌లాండ్ | 24 |
| మలయా | 23 |
| పాకిస్తాన్ | 22 |
| సిలోన్ | 8 |
| సింగపూర్ | 6 |
| కొరియా | 4 |
| హాంకాంగ్ | 2 |
| బర్మా | 2 |
| కాంబోడియా | 1 |

(వివరాలు [illegible] పేజీలో)

## కేరళ ఆరోగ్యమంత్రి (శ్రీ) వేలప్పన్ కాలధర్మం

తిరువేంద్రం ఆగస్టు 26 యు.యన్.ఐ

కేరళ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి వి. కె. వేలప్పన్ నేటి ఉదయం ఇక్కడికి 64 మైళ్ళ దూరాన పిలారులో మరణించారు.

శ్రీ వేలప్పన్ వయస్సు 64 సంవత్సరాలు ఈ యనకు భార్య. ఎనిమిది మంది సంతానం ఉన్నారు.

ఉదయం ఇక్కడి నుండిఅంబాలపుజా పూడామన్ బయలేరి చాలా వెళ్ళే వరకు గుండెనొప్పి వచ్చినదని సమీప ఆస్పత్రికి తీసుకొని వెళ్తుండగా మరణించారని తెలుస్తున్నది.

వేలప్పన్ 63జన్మదినోత్సవం నిన్న నే జరిగింది. ఆయన తన మిత్రుడు డాక్టర్ శివరామన్ నాయర్ తో కలిసి దేవరాపం తెనావర్గకు వెళ్ళవలసి రెండుమూడు సార్లు దగ్గి బాధిపడారని వెంటనే ఆయనకు అక్కడి ఒకటిన్నర పరాంగు దూరాన ఉన్న ప్రాథమిక ఆస్పత్రిలో చేర్చగా వైద్య సహాయం అందించిన తరువాత 10 నిమిషాలకు సిందాశద ఆస్పత్రిలో మరణించారని డాక్టర్ శివరామన్ నాయర్ తమ విలేఖరికి తెలిపినట్టు పి.టి.ఐ వ్రాస్తున్నారు.

అంత్యక్రియలకు మృత దేహాన్ని ఆయన స్వగ్రామమైన నాయికొంపిమకవెళుతున్నారు.

ముఖ్యమంత్రి పట్టంతాను పిళ్ళై తిరువేంద్రంలో ఉన్న ఇతర మంత్రులు వేలప్పన్ కుటుంబ సభ్యులు కారులో బయలేరి నాయికొంపి వెళ్ళారు

మరణవార్త తెలియగానే పిళ్ళై ఢిల్లీలో పర్యటిస్తున్న కాంగ్రెస్ జాతీయ వర్గాలు వగానికి దించివేయబడినవి

వేలప్పన్ మరణవార్త తమను వివలిసుని చేసిందని కాంగ్రెస్ సభాధ్యక్షుడు అతులా డాక్టర్ ప్రారంభించారో అన్నారు.

వలయప్పన్ బాగా సమర్థుడైన ప్రజా సేవకుడూ చాలా మితవాది నిరాడంబరుడూనని పేర్కొంటూ కాంగ్రెస్ సభాధ్యక్షుడు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

వేలప్పన్ అకాల మరణం రాష్ట్రానికే కాక వ్యక్తిగతంగా తనకు కూడా నష్టాన్ని కూటిల్లా తేసిందనిఆయన పేర్కొన్నారు

### అంత్యక్రియలు

సివిల్ మిలిటరీ గౌరవాలతో శ్రీ వేలప్పన్ భౌతిక కాయానికి నేటి రాత్రి యిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

భౌతిక కాయాన్ని ఊరేగింపుగా శ్మశానం వాటికకు తీసుకు వెళ్ళారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్టం తానుపిళ్ళై యితర మంత్రులు ఊరేగింపు ముందు భాగంలో నడిచారు. వేలమంది అధికార అనధికార ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు

వేలప్పన్ భౌతిక కాయాన్ని త్రివర్ణ పతాకాలతో అలంకరించి తుపాకులు అమర్చిన శకటంలో శ్మశాన వాటికకు ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు

కేరళ గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ శ్రీ వేలప్పన్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు వుంచారు

కేరళ పర్యటిస్తూ నేడు రేపు రెండు రోజులు రాష్ట్రమంతటా సంతాప దినాలుగా పాటించింది.

# 'ఆతిథ్య మర్యాద భారతీయ ధర్మం'

## మంత్రి శ్రీ ఆలపాటి అభిభాషణ

—(గ)—

### విజయవాడ రహదారి బంగళా కొత్త బ్లాక్‌కు శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ ఆగస్టు 26

ఇతరవట్టణాలు పరదేశంనుంచి వచ్చిన వాటిసార్థకు అతిథి సౌకర్యాలను కలగజేసే సాంప్రదాయం మన దేశంలో అనాదిగా చివస్తున్నదనీ ఈ ఉద్దేశ్యంతోనే ఆరోజుల్లో మహారాజులు, జమీందారులు సత్రాలను మొదలైన వాటిని నిర్మించారని ఆంధ్ర ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనా శాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య వేదికపై అన్నారు.

విజయవాడలో మునిసిపల్ రహదారి బంగళాలో అదనంగా ఒక కొత్త బ్లాకుకు శంకుస్థాపన చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశం అభివృద్ధి అవుతున్నందున యాత్రికులకు యిటువంటి అధునాతనమైన సౌకర్యాలు మేలుగ సేయడం అవసరమయిందని అంతేగాక ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా గ్రామీణ ప్రజలకు పట్టణాలు కేంద్రాలుగా ఉంటున్నాయని కనక విజయవాడ వంటి పట్టణంలో యింకా బాటసారుల అతిథి గృహాల నిర్మాణం అవసరమని కూడా ఆయన అన్నారు.

పూర్వకాలంలో రాజులు జమీందారులు చేపట్టిన ఈ పనులను నేడు ప్రజాసేవకులు నిర్వహించడం ఎంతో హర్షించదగిన విషయమని అన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ జి. యస్. రాజు మాట్లాడుతూ యాత్రికులకు చేసే సౌకర్యాలపై పై స్థాయి ప్రాధాన్యం ఆధారపడి ఉందనీ, ఎయిర్ కండిషన్ సౌకర్యాలను కూడా ఈ భవనాలలో ఏర్పాటు చేయాలని కోరుతున్నామని అన్నారు.

అనంతరం మునిసిపల్ కమీషనర్ తన నివేదికను చదువుతూ ప్రస్తుతం రు. 28000 ల అంచనాలో పథకాలను రూపొందించడం జరిగిందని ఈ బంగళా మీద ఒక అంతస్తు నిర్మాణాన్ని కూడా తలపెట్టటం జరిగిందని అన్నారు. మునిసిపల్ ఇంజనీరు శ్రీ కె. నరసింహారావు వందన సమర్పణంగావించారు.

జాడేపల్లిగూడెం వద్దలమ్మస్థానం మధ్య ఉన్న రోటులోనే ఉంచాలని అర్థిస్తూ జాడేపల్లిగూడెం రైతులు సమస్యవయోజనుల సంఘ కార్యదర్శి శ్రీ ఎద్దనపూడి సూర్యనారాయణ మంత్రికి ఒకవిజ్ఞప్తిని సమర్పించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉద్యోగుల సంఘం వారు, సమర్పించిన విజ్ఞప్తికి మంత్రి సమాధానమిస్తూ మెమోరాండంలోని అభ్యర్థన అన్నిటిని ప్రభుత్వం పరిశీలిస్తుందనీ విధి నిర్వహణలో ఉద్యోగుల దగ్గరనుంచి మంత్రివరకూ అందరికీ కార్యత ఉన్నదనే విషయాన్ని పరిశీలించాలని వారికి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలో కమిషనర్ కార్యతలకన్నా రెవెన్యూ ఇన్‌స్పెక్టరు కార్యతలు చాలా ముఖ్యమైనవని అన్నిశాఖలలోనిఉద్యోగులు పరస్పరం సహాయ సహకారాలు చేసుకోటానికి కృషి చేయాలని ప్రజాస్వామిక ప్రభుత్వంలో మనఃపరం ప్రజలనిధులపై జీవిస్తున్నామని గుర్తించుకొని తమచిత నిర్వహణలను అత్యంత జాగరూకతతో నిర్వహించాలని ఆయన అన్నారు.

ఇటువంటి సమావేశాలవల్ల ఒకరి కష్టాలనొకరు అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించు కోవడానికి అవకాశాలు కలుగుతాయనికూడా ఆయనఅన్నారు.

### గొలిగూడాలో దొంగతనం

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, ఆగస్టు 26

నిన్న రాత్రి గొలిగూడాలో ఒక ఇంటిలోకి దొంగ ప్రవేశించి వెయ్యి రూపాయల విలువచేసే బంగారు వెక్కెస్ కొన్ని వస్త్రములను దొంగిలించినట్లు తెలుస్తున్నది.

### ఇంజనీరింగ్ డిగ్రీ పొందిన నాన్ మెట్రిక్యులేట్

బరోడ ఆగస్టు 26 (పి. టి. ఐ.)

ఒక అమెరికన్ యూనివర్శిటీ మంచి ఇంజనీరింగులోమాస్టర్ డిగ్రీపొందినప్పటికి తాను ఇంకా నాన్ మెట్రిక్యులేట్ నేనని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు ఇక్కడ అన్నారు.

మెట్రిక్యులేషన్ ప్యాసవకుండానే వయోపరిమితులు పాటించి పరీక్షలు పాసయి సర్టిఫికెట్ పొందడానికి అమెరికా వెళ్ళానని. ఇదే ఈ వాదు భారత దేశంలో ముఖ్యమని ఆయన అన్నారు.

ఇక్కడ యం. యస్. యూనివర్శిటీలో సహకార శాఖ భవనానికి పూజోత్సవం చేస్తూ శ్రీ డే పై విధంగా అన్నారు.

### ఆంధ్రబ్యాంకు సుల్తాన్ బజారుల మధ్యరోడ్డు

విశాలం చేయడానికి కార్పొరేషన్ స్థాయిసంఘ సమావేశ నిశ్చయం

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, ఆగస్టు 26

ఆంధ్రాబ్యాంకు నుండి సుల్తాన్ బజారు వరకుగల రోడ్డును వెడల్పు చేయడానికి నిన్న యిక్కడ సమావేశమైన హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం నిశ్చయించింది. దీనికి రు. 20 600లు ఖర్చు కాగలదని అంచనా. టాంకుబండ్ నుండి బషీర్ బాగ్ మీదుగా అఫ్‌జల్ గంజ్‌కు ఆబిడ్స్ మొజంజాహీ మార్కెట్ ఉస్మాన్ గంజ్ పిడ్డియంబర్ బజార్ లు గుండా పోయే రోడ్డును కూడా వెడల్పు చేయడానికి నిశ్చయించారు. కార్పొరేషన్ తలపెట్టిన వివిధములైన కాంట్రాక్టులను కమిటీ కూడా ఆమోదించారు.

# అస్సాం రాష్ట్రంలో వరదల బీభత్సం

గౌహతి ఆగస్టు 23 (పి.టి.ఐ.)

బ్రాంగి ప్రవహించిన బ్రహ్మపుత్రా నది నీటిమట్టం గత 24 గంటలలోను మరొక 4 అంగుళాలు ఎక్కినట్లు నేడక్కడ తెలుస్తున్నది. వరదమట్టంలో మొన్నటిదినం దాదాపు మూడు అంగుళాలు పైగా తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం బ్రహ్మపుత్రానది నీటిమట్టం 166.16 అడుగులు ఉన్నది. అయితే ప్రమాదపు గుర్తు మాత్రం 160 అడుగుల వద్దనే ఉన్నది.

### వందలమంది ప్రజలు నిరాసితులైన సంఘటన

గోలపరాజిల్లాలో వరదలు తగ్గుముఖం పట్టినప్పటికీ పట్టణము మూడింట రెండు వంతులు ఇంకా జలమయంగానే ఉన్నదని జిల్లా ప్రచార శాఖాధికారి మండివచ్చిన ఉదితవార్త తెలుపుతున్నది. మహాన అయి నదుల మూలంగా గోలపరా జిల్లాలో వందలమంది ప్రజలు నిర్వాసితులైనారు. మరిగల, మరిఖల పర్వతమూలంలోను ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలలోను వరద బాధితులు తలదాచుకొంటున్నారు వరద బాధిత ప్రాంతాలన్నిటికి ఆహార పదార్థాలను తీసుకొని ప్రభుత్వోద్యోగులు పరుగెత్తారు. పాణినపం పంథ వించినట్టు మాత్రం ఇంతవరకు గోలపరా జిల్లామండి వార్తలేమీ రాలేదు.

### ఇతర జిల్లాలలో సహాయక చర్యలు

కమరుప్, నౌగాంగ్ జిల్లాలలో వరదబాధితుల సహాయం వారిని రక్షించేందుకు సైనికులు గెరిలాంటున్న చర్యలను అస్సాం పాంత సైనికాధికారి జనరల్ యమ్. యస్. ప్రధానియా పర్యవేక్షించారు.

నౌగాంగ్ జిల్లాలోని జాగరోడి కూడాయిల్ గొట్టాలు నీళ్ళలోమునిగిపోయినందున అయిల్ సరఫరా నిలుపు చేశారు. గౌహతి నూనె శుద్ధి కార్మాగారం నిలవలకు ఉపయోగించి పని చేస్తున్నది. సాయంత్రం 4 గంటలకు గౌహతిలో బ్రహ్మపుత్రానది నీటి మట్టం ప్రమాద స్థాయినిమించి దాదాపు 7 1/2 అడుగులు ఎక్కువదల్లా 6 1/2 అడుగులకు తగ్గింది.

### ఇతర ప్రాంతాలలో సైనిక సహాయానికి అభ్యర్థన

బ్రహ్మపుత్రా దరిదాపున ఉన్న ఉపనదులన్నీ కూడా పొంగి ప్రవహిస్తున్నట్లు ఇక్కడికి వార్తలు అందాయి ఈ ప్రాంతములలో కూడా వరద బాధితులకు తోడ్పడేందుకు సైనిక సహాయం కోరబడింది.

తేజ్‌పూర్, మంగళదాయి పట్టణాలలో దాదాపు 10 వేలమంది నిరాశ్రయులైనారు.

గోహపూర్, కళింగపూర్ మొదలైనవి అనేక గ్రామాలు జలమయమైనవని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కాంత శర్మ తెలియజేశారు.

సిసగిరిలోఏర్పాటుచేసిన సహాయశిబిరాలలో 4వేలమంది వరద బాధితులు తలదాచుకొన్నారు. తేజ్‌పూర్ పట్టణంలో పెద్దసంఖ్యలో ప్రజలున్నీ వరదలలో కొట్టుకొని పోయినవి.

### వరదబాధితుల మృతి

నాగ్‌పాగర్ జిల్లాలో ఉధృతంగా ప్రవహించిన వరదలో మునిగి గత వారం ప్రారంభంలో నలుగురు మరణించారు.

ప్రవాహంలో కొట్టుకొని పోతున్న వస్తువులను రక్షించటానికి ప్రయత్నించి నదిదారుణమరణానికి గురైన కమోలా నివాసి కూడా వారిలో ఒకరిని అధికార వార్తలు తెలుపుతున్నవి.

అస్సాం ఎగువ జోన్‌లో సహాయక చర్యలన్నింటిని పర్యవేక్షిస్తున్నారు. వరదల వలన జరిగిన నష్టాన్ని అంచనావేసి బాధితులకు సహాయం చేయటానికి డిప్యూటీ కమిషనర్‌తో కలిసి ఈయన సుబరీ జిల్లాకు వెళ్లారు.

### సహాయక చర్యలు

నిర్మానుష్య ప్రదేశాలలో ఉన్నటువంటి జాతీయ కుటుంబాలకు నూనె మనుగుల నియ్యం కరగలు పవ్వ వగైరా వంచిపెట్టారు.

# అంగోలా విప్లవకారులకు సైనిక శిక్షణ

### కాంగోలో శిబిరం ఏర్పాటు

లియోపాల్డ్ విల్ ఆగస్టు 26

అంగోలాలో పోర్చుగీస్ సైనికులతో పోరాడేందుకు శిక్షణ పొందటానికి 24 మంది ఆఫ్రికాయుల నాయకత్వంలో ఉన్నటువంటి దాదాపు 2 వందలమంది సైనికులు కాంగోలో ఒక శిబిరాన్ని నెలకొల్పుతున్నారు. ఈ ఆఫ్రికాయులందరికీ ఆఫ్రికియా జాతీయ విమోచనోద్యమ సైనికులు గెరిల్లా యుద్ధంలో శిక్షణ యిచ్చారు.

థిస్విల్లికి కొద్ది మైళ్ళ దూరంలోనే మారుమూల పొదలలో ఏర్పాటు చేయబడిన ఈ శిబిరం అంగోలా జాతీయ విమోచనోద్యమ సైనికులకు ఇచ్చి వేయబడింది.

కాంగో సైనికులకు ఉన్నటువంటి తుపాకులను లేక ఆకుపచ్చ రంగు దుస్తులను ధరించి యున్నట్లు ఈ సైనికులు గడ్డితో తనుగుడారాలనుఏర్పాటు చేసుకొంటున్నారు వారికి కాన్యా ప్రదేశంతోఉన్న సంబంధమల్లాఒకపోర్చుబుల్ రేడియో మాత్రమే కాని దుస్తులను ధరించిన ఆఫ్రికాయులకు విప్లోక్కుమాత్రం ఉన్నవి కాని వారి వద్దలను మాచించే గుర్తులు లేవు.

# నగరంలో ప్రతి వార్డుకు చౌక డిస్పెన్సరీఏర్పాటు

### కార్పొరేషన్ స్థాయి సంఘం సూచన

విశాఖపట్నం ఆగస్టు 26 (వి. ఎస్. ఎస్.)

ఉత్తమ అర్హులకు వైద్య సౌకర్యాలు కల్పించేందుకు వారుకోక చౌక రేటు డిస్పెన్సరీలు నెలకొల్పాలని హెల్త్ కమిటీ చేసిన సిఫారసులను మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘం ఆమోదించింది

గత ఐదుసంవత్సరాలుగా విశాఖపట్నం డివిజన్‌లో పనిచేస్తున్న చౌక రకపు అప్పుతులను జయప్రదంగానిర్వహించినందుకే ఈ నిర్ణయానికి కారణమనిపిస్తున్నది

పై ప్రతిపాదనను కార్పొరేషన్ ఆమోదించినపక్షంలో నత్సేసంవత్సరం నుండి ప్రారంభించబడనున్న ఈ డిస్పెన్సరీలను ఎక్కడెక్కడ పెట్టవలసి రాని విషయం ఆలోచించబడుతున్నది. ఇవి పనిచేయటానికి 17.414 రూపాయిలు ఖర్చుచేయవలసియుంటుందని విశాఖపట్నం డివిజన్ అదనపు ఆరోగ్యశాఖాధికారి పనిచేస్తున్నట్లు తెలుపుతున్నారు.

# పశ్చిమ రాజ్యాల బెర్లిన్ ఆక్రమణ చట్ట విరుద్ధం

### తూర్పు జర్మనీ ప్రభుత్వం వ్యాఖ్య

బెర్లిన్, ఆగస్టు 26 (యు. పి.)

పశ్చిమ రాజ్యాల బెర్లిన్ ఆక్రమణ చట్టవిరుద్ధమైనదిగా పేర్కొంటూ బెర్లిన్ పై వాటికు రాజ్యాల అప్పగింతకి పశ్చిమ దేశాలు స్వస్తిచెప్పాయని తూర్పు జర్మనీ ప్రభుత్వం నేడు అన్నది.

పశ్చిమ రాజ్యాల హారు ఆగస్టు 28 తేదీన మాస్కోకు పంపిన లేఖపై తూర్పు జర్మనీ విదేశాంగ వ్యవస్థీకరణ వ్యాయశాఖ వధాధికారి మైఖేల్ కోల్ మాట్లాడుతూ తూర్పు జర్మనీ అధికార వార్తా సంస్థకు ఈ విధంగా ఒక ప్రకటన పంపారు.

మూడు పశ్చిమ రాజ్యాలు స్వయం నిర్ణయాలతో తమకు కావలసిచ్చగా బెర్లిన్‌లో స్థాపించిన ప్రభుత్వాన్ని బాన్‌లోని తమ రాయబారుల యిష్టమాన్యం కింద ఉంచటానికి చేసే ప్రయత్నాలవల్ల తూర్పు జర్మనీ దాని రాజధానికి సంబంధించి వ్యవహారాలలో పట్టి మార్పురాదు

# తూర్పుజర్మన్ సరిహద్దు పోలీసుల కాల్పులు

బెర్లిన్, ఆగస్టు 26 (రాయిటర్

ఒక తూర్పుజర్మనీ దేశస్థుడు ఉభయ ప్రాంతాలకూ మధ్యగల 100 గజాల వెడల్పువున్న సరిహద్దు శాలువను ఈది అమెరికా ఆక్రమిత ప్రాంతంలోకి దాటి పోవడానికి ప్రయత్నించగా తూర్పు జర్మనీ సరిహద్దు కావలి సైనికులు కాల్పులు జరిపారు. కాని గుళ్ళు అతనికి తగులలేదు తూర్పుజర్మనీ వదిగస్తి దళం సైనికులు ఆ వ్యక్తిని పట్టుకున్నారు.

ఇంచుమించు అదే సమయంలో ఇరవై యేళ్ళ ప్రాయం వున్న ఒక తూర్పుజర్మన్ పోలీసు సరిహద్దు అడుగోడపైకి ఎక్కి గుళ్ళవర్షం కురుస్తున్నప్పటికి పశ్చిమజర్మనీలోకి దూకి పారిపోగలిగాడు.

రాత్రి చాలా పొద్దు తుపాకీకాల్పుల ధ్వని వినవచ్చిందని పశ్చిమ జర్మనీ పోలీసులు తెలుపుతున్నారు. అయితే అంతగా కాల్పులు జరపడానికి కారణ మేమిటో తెలియలేదు. పోలీసు గోడ ఎక్కినచోట పది తుపాకీ కాల్పుల ధ్వని వినవచ్చింది.

గత గురువారంనాడు 19 సంవత్సరాల తూర్పుజర్మనీ పోలీసు ప్రాంతంలోకి దాటుకొనే ప్రయత్నం చేస్తుండగా తూర్పు జర్మనీ సైనికులు అతనిని కాల్చివేశారు ఆ పోలీసు జవాను మృతదేహాన్ని అక్కడ అన్న నివసిస్తున్న గ్రామంలో అంతిమ క్రియల కోసం విన్న పశ్చిమ జర్మనీకి విమానంలో చేరవేశారు.

# స్వర్గీయ షాహీద్ సిద్దికీ హాస్యరచనల ప్రచురణ

### ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయం

హైదరాబాదు ఆగస్టు 26
(ఎ. యస్. యస్.)

స్వర్గీయ షాహీద్ సిద్దికీ హాస్య వ్యంగ్య రచనల సంకలనాలను ప్రచురించ దానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిశ్చయించింది.

ఈ సంవత్సరాంతానికి ప్రచురణ పూర్తి అవగలదని కూడా తెలుస్తున్నది. దీనిని అన్నగా వచ్చిన మొత్తంలో కొంతభాగాన్ని శ్రీ మతి తహిరీ షాహీద్ సిద్దికీకి సమర్పించడానికి కూడా అకాడమీ నిశ్చయించింది.

సైరచనలు యింతకు పూర్వం ఉర్దూ దినపత్రిక "సియాసత్"లో ప్రచురితమైనవి. ఈ పత్రిక సంపాదకుడు శ్రీ అబీద్ అలీఖాన్ వేసిన తీర్మానాన్ని పురస్కరించుకొని అకాడమీ వీటిని ప్రచురించడానికి నిశ్చయించింది.

# వివాద పరిష్కారంలో దౌర్జన్యానికి స్వస్తిచెప్పే ప్రమాణ స్వీకారం

### జోనల్ కౌన్సిల్ కమిటీ పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (పి.టి.ఐ)

వివాదాల పరిష్కారానికి ఎటువంటి పరిస్థితిలోను దౌర్జన్యానికి తలపడకుండా మనే ప్రమాణ వాక్యాలపై వంతకాలు చేసే విషయాన్ని కూడా రేపటి నుంచి జరుగబోయే జోనల్ కౌన్సిల్ కమిటీ పరిశీలనకు ముగ్గురు సభ్యులు కార్పొరేషన్ స్థాయి సంఘం ఆమోదించింది

గత ఐదుసంవత్సరాలుగా విశాఖపట్నం డివిజన్‌లో పనిచేస్తున్న చౌక రకపు అప్పుతులను జయప్రదంగానిర్వహించినందుకే ఈ నిర్ణయానికి కారణమనిపిస్తున్నది

పై ప్రతిపాదనను కార్పొరేషన్ ఆమోదించినపక్షంలో నత్సేసంవత్సరం నుండి ప్రారంభించబడనున్న ఈ డిస్పెన్సరీలను ఎక్కడెక్కడ పెట్టవలసి రాని విషయం ఆలోచించబడుతున్నది. ఇవి పనిచేయటానికి 17.414 రూపాయిలు ఖర్చుచేయవలసియుంటుందని విశాఖపట్నం డివిజన్ అదనపు ఆరోగ్యశాఖాధికారి పనిచేస్తున్నట్లు తెలుపుతున్నారు.

# విజ్ఞాన విశేషాలు

### ఆదర్శప్రాయమైన విమానం

విమానాలు ఊరోజుల్లో హెచ్చు పరిమాణాలకు గురియగుట పరిపాటి అయి ది. దీనికి కారణం అత్యంతవేగం గలజెట్ విమానాలు దిగేటప్పుడు పెక్కు లక్షటన్నుల్ట్ శిఖరానికి సమాంతరంగా ఉండడమే. శీర్షముఖంగా దిగి వాలేటివా పరిమాణాలు తగ్గినప్పుడు పర్యవసాలు అవిపాయి పడుతున్నారు. ఉదాహరణకు ఆధునిక వాయుసేన విమానం లో పరిశోధనార్థమై ప్రవేశపెట్టబడుతూ మంతటా ప్రముఖం సాగుతున్నది. పశ్చిమ జర్మనీ కూడా ఈరంగంలో ఇతోధిక కృషి చేస్తున్నది. ఎఫ్. డబ్ల్యు. 260 నమోవా నౌక దానిని ఈ పంథ రచనలో రూపొందించారు జెట్ మెనిలో ఉన్న పాకేల్ఫ్ సంస్థ ఇందుకు తోడ్పడింది.

పశ్చాత్య పైమానికయంత్రశాస్త్రవేత్తలు గెర్హార్డ్ ఎగెర్స్ జెట్ మెనిసంస్థలో పనిచేస్తూ పై శెప్పిన నమోవా మరుపొందించారు శీర్షముఖంలో పైకి లేచి క్రిందికిదిగు విమానాలకు మించి భవిష్యత్తు గలదని పేర్కొన్నారు. దీనికి కారణం విమానం పైకి లేవడానికిగాని క్రిందికి దిగడానికిగాని విమానాశ్రయ లోపల్ళపొడ్డి దౌడుమార్గం రన్ వే అవసరంలేదు. అత్యవసర పరిస్థితులలో ఎక్కడపడితే అక్కడదిగవచ్చును. ఉత్తిజ రమాంతరంగా దిగే ఎగిరే విమానాలు ఎక్కువ వేగంతో పోవడంవల్ల ప్రమాదం నుండి తప్పించుకునే అవకాశం తక్కువ శీర్షముఖంగా పైకి ఎగిరే దిగే విమానాల విషయంలో ఈసమస్య లేదు. ఎఫ్. డబల్ యు 260 నమోవా విమానం ఒకటి ప్రదర్శనార్థం తయారు చేసి వోల్వోపోవర్లులోని విమానాల ప్రదర్శనలో చూపించారు. ఈ సందర్భంలో ఎగెర్స్ మాట్లాడుతూ మనకు కావల్సిన తత్ద్రవ్యగుణములు లేవు. పైగా ఇంజనుల కొరత కూడా ఉన్నదన్నారు. ఈ విమానానికి ముప్పైఆరు వందలకిలో పౌనుల ఒత్తిడిగల పంజెర్డు ఇంజనులు కావాలి విమానం చక్కటానికి ఇటూ విగిచవడి ఉంటాయి. కాళ్ళాకారంగా ఇంజనులు వాటి బరువుకు వదిహేను రెట్లు ఒత్తిడిని ఉత్పత్తి చేస్తాయి. ఇట్టు వదిలేసే ఇంజనులు ఇప్పుడు తయారుగా లేవు. ఉత్పత్తి చేయటానికి రెండేళ్లు పడుతుంది. ఎఫ్. డబల్ యు. 260 విమానం ఆకాశంలో వేగం సుమారు గంటకుతొమ్మిది వందల ఆరువై కిలోమీటర్లు ఉంటుంది. ఎనభై ఐదు నుండి కూర్చోడానికి అవకాశం ఉంది. రెండువేల మైళ్ళు మధ్యదూరంగల రెండు స్థలాల మధ్య పశ్చాయిగా ఎక్కువ దిగకుండా ఎగుసుతుంది పెట్రోలాప్టర్లు కూడ శీర్షముఖంగానే పైకి ఎగరడం క్రిందికి దిగడం చేస్తాయి. కాని దానికంటే ఈ క్రొత్త నమోవా ఎఫ్. డబల్ యు 260 విమానం అనేక మెలుకువలు కలిగిఉంది. 1970 నాటికి ఇట్టి విమానం ఆకాశంలో ఉండవచ్చును.

ఈ రకం విమానాల్ని బాడకంలోనికి తీసుకురావడానికి సుమారు ఇరవైకోట్ల డచ్ మార్కులు కావాలి. యునైటెడ్ స్టేట్సులోమగోట్ విగ్రహంలోమ ప్రాన్సులోను ఇట్టి పథకాలు ప్రభుత్వదత్తాన్యాయధులు లభించాయి. కాని పశ్చిమజర్మనీ స్వేచ్ఛాయత ఆర్థికపరిస్థితుల ప్రకారం విమాన పారిశ్రామిక రంగంలో వైయక్తిక సంస్థలే పెట్టుబడినంతటిని కూర్చుకోవాలి. ఎఫ్ డబల్ యు 260 విమానం ఇతర విమానాలకంటే పదిరెట్లు క్షేమకరం.

### జర్మను భౌతిక విజ్ఞానశాస్త్రజ్ఞుడు హైజెన్‌బర్గ్ కనుగొన్న నూతననూత్రం

సృష్టి రహస్యానికిమూలమా అన్నిని పశ్చిమజర్మనీ విజ్ఞాని హైజెన్‌బర్ నిర్వచించాడు. ఈ సూత్రం అంతర్జాతీయ ఖ్యాతిపొందినది. 30కి పైగాఉన్న పరమాణుకణాల వరస్వర ప్రక్రియలు ఈ గడితసూత్రంలో ఇమిడియున్నవి.

భౌతికశాస్త్రములో నోబెల్ బహుమతులుపొందినవారు ప్రతి ఏడాది శాస్త్రవేత్తలు సరస్సు సమీపంలోఉన్న లిందావట్టణములో సమావేశమై విజ్ఞాన విషయాలు ముచ్చటిస్తూ ఉంటారు. ఈ సమావేశానికి పోటాపోటీవారిలో జర్మన్ విజ్ఞాని హైజెన్‌బర్ ఒకరు. ఈయన 'ఆణుసూత్రాన్ని గూర్చి చెప్పగోరిన గాలిదుమారాన్ని' స్వస్తిచెప్పాలని నిశ్చయించుకున్నాడు. ఈ సూత్రం 'సృష్టి రహస్యానికి మారు' అని లోకంలో ప్రసిద్ధి. ఇందులో పరమాణు కణాల క్షేత్ర రూప తత్వాన్ని విశదీకరించారు ఈ విషయాన్ని మొట్టమొదట మాక్స్‌ప్లాంక్ శతజయంతుత్సవం 28 ఏప్రిల్ 1968 జరిగినప్పుడు బయటపెట్టారు. అప్పటినుండి ప్రపంచ విజ్ఞానులు ఈ విషయమై మరింత లోతుగా చించడం మొదలు పెట్టారు. ప్రపంచ వస్తుజాలానికి మూల రహస్యం తెలుసుకోవానికి ఈసూత్రం ఉపయోగపడుతుందని అమెరికన్ విజ్ఞాని ఒకరు పేర్కొన్నారు.

ద్రవ్య స్వభావాన్ని గూర్చి విశదీకరించే శాస్త్రీయ సూత్రాలలో హైజెన్‌బర్గ్ సూత్రం మొట మొదటిది. అంతకు ముందు ప్రత్యేక శాస్త్రీయ విజ్ఞాని ఆల్బర్ ఐన్‌స్టైన్ నిర్వహించిన సూత్రం. కాలు మరణించి ముప్పదిఏడేళ్ళ తరువాత సూత్రాలు ఇవి. ఇవి పరమాణువుకు సంబంధించినవి. ఇతర కణాలు వాటి "ప్రతి కణాలు" అంతరాళమందు భూమిని చేరకాయి. అని అంతరాళరజాల మందు ఉత్పత్తి అవుతాయి వాటి పేరు మీసాన్ లు.

శాస్త్రీయ పేలు 1961 లో ప్రస్పెజ్ నగరంలో సమావేశమైనప్పుడు "విట్మాన్ సాంప్రదాయ శాస్త్రీయ విజ్ఞానం" యొక్క ఉత్కృష్టతను ఉద్ఘాటించారు విద్యుదయస్కాంత క్షేత్రం యొక్క క్వాంటమ్ సిద్ధాంత మీద విట్మాన్ తన సిద్ధాంతానికి పాతిపదికగ తీసుకున్నాడు. ఈ సిద్ధాంతం ముప్పైఏళ్ళకిందటనే గడిత సూత్రాలద్వారా సాధించబడింది. అయితే హైజెన్‌బర్గ్ సూత్రం "సాంప్రదాయ సిద్ధాంతాని"కి భిన్నమైంది. అది నవీన పరిష్కార మార్గంగా పేర్కొనబడింది. 1948 లోయ్యూ. హైజెన్‌బర్గ్ పరమాణు కణాల ఉనికిని వ్యతిరేకించారు. విట్మాన్ అనుచరుల సిద్ధాంతాన్నిటిని కాలు దన్నేరు. ఇటీవల హైజెన్‌బర్గ్ నూతన సిద్ధాంతం అటు విట్మాన్ సిద్ధాంతానికి ఇటు చ్యూ సిద్ధాంతానికి మధ్యగా ఉంది.

హైజెన్‌బర్గ్ నూతన సిద్ధాంతాన్ని బలపర్చేవాడు రెండేళ్ళక్రితం అమెరికాలో లభించేడు. అయన పేరు డాక్టర్ థేమస్. ఎయిర్స్. ఎస్. ప్రొఫెసర్ అమెరికా గోష్ఠిలో మాట్లాడుతూ పరమాణు కణాల వ్యవహారం సిద్ధాంతానికి పునాదిగా పనిచేస్తూ ఉన్నదని అన్నారు. స్వరిలోనే ఆకాశం నిశితమైన ఫలితాన్ని హైజెన్‌బర్గ్ శాస్త్రీయ పరిశోధనా రంగానికి అందజేయవచ్చును. తన సహోద్యాయుడు డాక్టర్ డూర్ కాను కలసి అప్పుడే చెప్పుకోవగ్గ ఫలితాన్ని పొందేరు. విజ్ఞానపరిశోధన అంతా ఫలితాలకై ఎదురుచూస్తుంది.

(యు పి. ఎస్.)

# రెండు వర్గాల మధ్య ఘర్షణలో ఇద్దరి మృతి

రాంబోట్ ఆగస్టు 26

మొన్న గురువారంనాటి రాత్రి జహామాడ్ జిల్లాలో పెర్వాల్‌కు 25 మైళ్ళ దూరంలో ఉన్న బిల్ సార్ గ్రామంవద్ద రెండు వర్గాల మధ్యజరిగిన ఘర్షణలో ఇద్దరు మరణించారని ఇతరులకు గాయాలు తగిలాయని ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది. ఒక బెమలిని తుపాకీ కాల్చినందువల్లనే ఈ ఘర్షణ ప్రారంభమైంది.

# హుబ్లీలో కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ స్థాపన

హుబ్లి, ఆగస్టు 26 (పి. టి. ఐ)

ఇక్కడ కొత్తగా ఏర్పాటైన హుబ్లీ ధర్వార్ కార్పొరేషన్ పక్షాలు కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీని ఒక దానిని నిన్న ఇక్కడ స్థాపించారు.

డాక్టరు వి. వి. తెగ్గిమణి నాయకులుగానూ, పి. కె. కమలాను కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

కొత్తగా స్థాపించిన నగర కార్పొరేషన్ అభివృద్ధికి పక్షులందరూ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ సివిక్ లోర్డు తరపున పక్షులకు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, అధ్యక్షుడు శ్రీ హుబ్లి కెరి అన్నారు.

# యల్. ఇ. సి. ఉద్యోగుల ప్రదర్శనలు

పూనా, ఆగస్టు 26 (పి.టి.ఐ.)

అఖిల భారత బీమా ఉద్యోగుల యూనియన్ ఆదేశాల ప్రకారం పూనా డివిజను బీమా ఉద్యోగులు నిన్న కోర్కెల దినాన్ని జరిపారు.

సాయంత్రం తిలక్ స్మారక మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి బీమా ఉద్యోగుల పరిస్థితి మెరుగు కోర్కెలను అధికారులు పరిశీలించి వాటి విషయమై ఒక అంగీకారానికి రావటానికి తిగిగి సంభాషణలను వెంటనే ప్రారంభించటం చేయాలని తీర్మానం చేశారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. యస్. కాలహంస శ్రీ దత్తాదేశ్ ముఖ్ లు కూడా సమావేశంలో ప్రసంగించారు.

అనేక మెలుకువలు కలిగిఉంది. 1970 నాటికి ఇట్టి విమానం ఆకాశంలో ఉండవచ్చును.

ఈ రకం విమానాల్ని బాడకంలోనికి తీసుకురావడానికి సుమారు ఇరవైకోట్ల డచ్ మార్కులు కావాలి. యునైటెడ్ స్టేట్సులోమగోట్ విగ్రహంలోమ ప్రాన్సులోను ఇట్టి పథకాలు ప్రభుత్వదత్తాన్యాయధులు లభించాయి. కాని పశ్చిమజర్మనీ స్వేచ్ఛాయత ఆర్థికపరిస్థితుల ప్రకారం విమాన పారిశ్రామిక రంగంలో వైయక్తిక సంస్థలే పెట్టుబడినంతటిని కూర్చుకోవాలి. ఎఫ్ డబల్ యు 260 విమానం ఇతర విమానాలకంటే పదిరెట్లు క్షేమకరం.

# అగస్టు 31 న ట్రినిడాడ్-టొబాగో స్వాతంత్ర్యావతరణ

*వెస్టిండీస్‌లోని బ్రిటిష్ అధీన ప్రాంతము ట్రినిడాడ్-టొబాగో ఆగస్టు 31 వ తేదీన స్వాతంత్ర్యం లభించుతుంది. స్వాతంత్ర్యోత్సవాలకు రాజు ప్రతినిధిగా వైస్రాయ్ రాయల్ హాజరవుతారు.*

ట్రినిడాడ్ టొబాగో స్వాతంత్ర్యానికి ఒక ప్రాముఖ్యం ఉన్నది. ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థలనుఏర్పాటు చేసే అధికారం బాయక్‌గా రూపొందించి ప్రజా సౌకర్యాలను ఎక్కువ రెయడం ద్వారా తన ఆధీన ప్రాంతాలకు స్వాతంత్ర్యం లభించేయాలనే విధానమును వెస్టిండీస్‌లో బ్రిటన్ అనులు జరపడం ఇంతటిలో పూర్తి అవుతుంది. స్వాతంత్ర్య పాలనలో ట్రినిడాడ్-టొబాగోకు బ్రిటిష్ ఆర్థికసహాయమూ పాంతికి సహాయమూ తోడ్పడనవి.

స్వాతంత్ర్యం ఎప్పుడు లభించవలయ్యాలి? స్వతంత్ర రాజ్యాంగం ఏవిధంగా ఉండాలి? అనే అంశములపై మే - జూన్‌లలో లండన్‌లో జరిగిన సమావేశం ట్రినిడాడ్-టొబాగో ప్రతినిధి వర్గానికి, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులకు ఒప్పందము కుదిరినది. రాజ

క్రీడాభూమి

ఆసియా క్రీడోత్సవాలు:

# 8 స్వర్ణ పతకాలతో జపాన్ పైచేయి

## 400 మీటర్ల పరుగు పందెంలో మిల్టాసింగ్ గెలుపు

జకార్తా, ఆగస్టు 26 (రాయిటర్ ఎ.పి.)

ఆసియా క్రీడోత్సవాల రెండవ రోజు పోటీలలో జపాన్ ఆరు బంగారు పతకాలను గెలుచుకొంది. 100మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం గెలుచుకొని ఆసియాలో వంద వ్రేగిదమ స్థానం ఆక్రమించిన మహమ్మద్ సారంగత్ అనే ఆరేళ్ళ ఇండోనిషియా విద్యార్థిని వేలాదిమంది ఉత్సాహవంతులు అభినందించారు.

అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన మిల్టాసింగ్ 400 మీటర్ల పందాన్ని 46.9 సెకండ్లలో పూర్తిచేసి ఏకైక అందరికన్నా ముందు విజయం సాధించారు.

జపాన్ అయిదు స్వర్ణ పతకాలు మూడు రజత పతకాలు రెండు కాంస్య పతకాలను గెలుచుకొనడంలో క్రీడాకారులు అమోఘంగా కృషి చేశారు.

80 మీటర్ల హర్డిల్స్ పోటీలో ఇకూటి యెడా 11.6 సెకండ్లలో పూర్తిచేసి అదేటీముకు చెందిన కియోకోషిమాడా తృతీయ స్థానం ఆక్రమించింది. ఈ పోటీలో ద్వితీయ స్థానం ఫిలిప్పైన్స్ గెలుచుకొంది.

800 మీటర్ల పోటీ బోర్డ్ జంప్ పోటీలో జపాన్ క్రీడలు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకొన్నారు.

అతిథ్యం ఇస్తున్న ఇండోనిషియాకు 100మీటర్ల పోటీలో ప్రథమ బహుమతి లభించింది. 22 ఏళ్ళ వయస్సు కలిగిన మహమ్మద్ సారంగత్ స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. మలయాకు చెందిన జగదీశన్ ద్వితీయ స్థానం ఆక్రమించాడు

### బాడ్మింటన్

బాడ్మింటన్ పోటీలో థాయ్‌లాండ్ జట్టు అంపైర్ నిర్ణయానికి వ్యతిరేకంగా క్రీడాస్ఫూర్తిని నిమ్కరించడంతో ఇండోనిషియా స్వర్ణ పతకం గెలుచుకున్నట్టు నేటి రాత్రి ప్రకటించారు.

### ఫీల్డ్ హాకీ

ఫీల్డ్ హాకీ పోటీలో 2 0 గోలుతో హాంకాంగ్ దక్షిణ కొరియాపై విజయం సాధించింది.

### వాలీబాల్

వాలీబాల్ పురుషుల పోటీలో 15-0, 15-8, 15-4 పాయింట్లతో దక్షిణ కొరియా థాయ్‌లాండ్‌ను ఓడించింది.

స్త్రీల పోటీలో జపాన్ దక్షిణ కొరియాను ఓడించింది. స్కోరు వివరాలు: 15-12, 15-1, 15-6.

ఇంటర్నేషనల్ వర్గతి పురుషుల పోటీలో కాంబోడియాపై బర్మా విజయం సాధించింది. స్కోరు వివరాలు. 8-1, 8-15, 15-7, 15 6 15-9.

### ఫెడరేషన్ అధ్యక్షుని ఎన్నిక

ఆసియా వాలీబాల్ ఫెడరేషన్ జపాన్‌కు చెందిన మసైఖినిషి కాజాను వచ్చే రెండు సంవత్సరాలకు అధ్యక్షుడుగా నేడు ఎన్నుకొనిరి.

సింగపూర్, మలయాలనుగుర్తులుగా చేసుకోవాలనికూడా ఫెడరేషన్ సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఫెడరేషన్ సభ్యత్వం సంఖ్య 17కు పెరిగింది.

### టెన్నిస్

టీమ్ టెన్నిస్ పోటీలో జపాన్ ఫిలిప్పైన్స్ రెండుదేశాల నూతన మ్యాచ్‌లు ఓడిపోకుండా రికార్డు నిలకొల్పాయి ఈ పోటీలు రేపటిరోజుకూడా జరుగుతాయి.

నేడు జరిగిన డబుల్స్ పురుషుల పోటీలో వాలుగు సింగిల్స్ ఒక డబుల్స్ మ్యాచిలో జపాన్ థాయ్‌లాండ్‌ను అణగద్రొక్కింది.

జపాన్ క్రీడాకారులు ఆటలో పాల్గొనడం నేడే మొదటిరోజు.

రేపు జపాన్ కాంబోడియాను ఓడించగలిగితే సెమీఫైనల్స్‌కు అర్హత కలుగుతుంది

స్త్రీల పోటీలో జపాన్ థాయ్‌లాండ్‌పై విజయం సాధించింది. ఫిలిప్పైన్స్‌పై గెలిచిన జపాన్ నేటి విజయంతో థాంపియన్‌షిప్ కొరకు ఇండోనిషియాతో పోటీ పడుతుంది.

సింగపూర్ ఇండియా మలయా టీములు ఉనర్ నాకౌట్‌కు అర్హత సాధించాయి.

### బాస్కెట్‌బాల్

బాస్కెట్ బాల్ ఆటలో జపాన్ మలయాను ఓడించింది. స్కోరు వివరాలు; 65 — 56.

### బాక్సింగ్

ఫ్లై వెయిట్ బాక్సింగ్ మొదటి రౌండ్‌లో దక్షిణకొరియాకు చెందిన చుంగ్ పీన్ చో కాంబోడియాకు చెందిన హువ్ హువ్ మటడించారు.

### రెస్లింగ్

గ్రీకో-రోమన్ రెస్లింగ్ 78 కిలోల రెండవ రౌండులో ఆన్ జెయింగ్ (కొరియా) లక్ష్మణ్ కాంత్ పాండే (ఇండియా)ను ఓడించాడు.

మిడిల్ వెయిట్ రెండవ రౌండ్‌లో జపాన్-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న పోటీలు రెండవ రోజులో ప్రవేశించి నప్పటికీ ఆసియా క్రీడోత్సవాలలో ఇజ్రాయెల్ ఫార్ములాలు పాల్గొనే విషయమై ఇండోనిషియా అధికారులకు ఆసియా గేమ్స్ ఫెడరేషన్‌కు మధ్య భేదాభిప్రాయాలు నేడు తీవ్రమైనాయి. వాలుగు అంతర్జాతీయ క్రీడా సంస్థలు ఆసియా క్రీడోత్సవాల ఇండోనిషియా నిర్వాహకులను విమర్శించాయి.

జపాన్ క్రీడాకారులు ఆటలలో పాల్గొంటున్నప్పటికీ పోటీలలో పాల్గొనడమా లేక విరమించడమా అనే విషయమై జపాన్ క్రీడాసంస్థల అధికారులు తమ మధ్య జపాన్ రాయబార కార్యాలయం అధికారుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చలు కొనసాగిస్తున్నారు

ఇజ్రాయెల్ ఫార్ములాలకు ప్రవేశం కలిగించనందున అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ఆసియా క్రీడోత్సవాలకు సహాయాన్ని ఉపసంహరించుకొంటుందని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం వ్రాసిన లేఖ డాక్టర్ అట్టోమాయర్ వ్రకటించాడు.

ఆ రెండు దేశాల క్రీడా కారులు యిక్కడకు రాకుండా ఇండోనిషియా ఆటంక పరచిందని ఆసియా గేమ్స్ ఫెడరేషన్ కౌన్సిల్ నిన్న ప్రకటించింది ఆసియా గేమ్స్ ఫెడరేషన్ నియమావళికి ఉల్లంఘించడమేనని ఆరోపించింది కూడా.

జపాన్ అమెచ్యూర్ అథ్లెటిక్ అసోసియేషన్ సూచనకు వ్యతిరేకంగా జపాన్ క్రీడా కారులు ఆసియా క్రీడోత్సవాలలో పాల్గొంటారని జపాన్ టీము అధికారి ఒకరు నేడు యిక్కడ వ్రకటించారు

### న్యాయ స్థానం ఏర్పాటు

ఆసియా క్రీడోత్సవాలలో జరిగే నేరాలను శిఘ్రంగా పరిష్కరించే నిమిత్తం జకార్తా పైనివాసి కారులు ప్రత్యేక న్యాయ సాధాన్ని నెలకొల్పారు.

## ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

### పడుత్వం వీలైనంత పేరదు

### సాయపడగలదని శ్రీ కనుంగో హామీ

కలకత్తా, ఆగస్టు 26 [పి. టి. ఐ]

ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి వీలైనంత మేరకు ప్రభుత్వం సర్వవిధాలా తోడ్పడగలదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ విద్యానంద కనుంగో నేడిక్కడ ప్రకటించారు.

ప్లాస్టిక్ పరిశ్రమకు సంబంధించిన వాలవ సమ్మేళనంలో ప్రసంగిస్తూ పరిశ్రమ అభివృద్ధికై దీనికి సంబంధించిన ఒకటోటి తేరి పథకాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించిన పక్షంలో తగిన ప్రయోజనం కలుగక పోదని ఆయన అన్నారు.

## హైదరాబాదు జిల్లాబోర్డు కన్సర్వెన్సీ ఉద్యోగులు

### కార్పొరేషన్ సిబ్బందిలో చేర్చుకోవాలని ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు ఆగస్టు 26 [ఎ.ఎన్.ఎస్]

హైదరాబాదు మాజీ జిల్లాబోర్డు క్రింద ఉన్న కన్సర్వెన్సీ కారు గామాలు సరూర్ నగర్ సికిందరాబాద్ కొత్తపేటలలో పనిచేస్తున్న దాదాపు 80 మంది కన్సర్వెన్సీ పనివారిని కార్పొరేషన్ సిబ్బందిలో కలిపివేయాలినందని మునిసిపల్ కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

వీరిలో ముగ్గురు పూర్ములు ముగ్గురు పాకీవారు24మందిజామాదారులుఉన్నారు.

అవసరమైతే జూనియర్ సిబ్బందిని తొలగించైనా వారిని కార్పొరేషన్ సిబ్బందిలో చేర్చుకోవాలని కూడా ప్రభుత్వాదేశంలో ఉంది

## ఎగుమతిదారులకు ఋణసౌకర్యాలు

### ఏర్పాటుచేయాలని రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉద్బాటన

పూనా, ఆగస్టు 26 [పి. టి. ఐ.]

ఎగుమతులను అభివృద్ధిపర చటానికి ఎగుమతిదారులకు తగిన రీతిలో పథకాలను సమకూర్చవలసిన అవసరాన్ని గూర్చి రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నొక్కి చెప్పారు

శ్రీ భట్టాచార్య అఖిల భారత ఉత్పత్తి దారుల ప్రథమ త్రైమాసిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"తృతీయ పంచవర్ష ప్రణాళికలో 8,7000 కోట్ల ఎగుమతుల లక్ష్యాన్ని పూర్తి చేయడమంటే సామాన్యమైన విషయంకాదు.

ఎగుమతులను అభివృద్ధిపరచడానికి మార్గాలు ఆలోచిస్తున్న సందర్భంలో ఉత్పత్తి బిలువైన ఒక తీవ్ర వస్తు మార్కెటింగు పరిశోధన సంబంధమైన అనేక సమస్యలు ఎదురవుతున్నవి

సంఘాధ్యక్షుడు శ్రీ ప్రభు విమెహతా సమావేశానికి అధ్యక్షత వహించారు.

# కేంద్రంలో హిందీ, రాష్ట్రాల స్థాయిలో ప్రాంతీయ భాషలలో పరిపాలన

### ఆందోళన కొనసాగించేందుకై అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 26

కేంద్రంలో హిందీ రాష్ట్ర స్థాయిలో ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా ఆమోదింప చేసేందుకై ఉద్యమాన్ని నిర్వహించే నిమిత్తం ఇరవైమంది సభ్యులతో అడ్‌హాక్ కమిటీ నేడు ఇక్కడ ఏర్పాటయింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ప్రధానాధ్యాపకులు ప్రొఫెసర్ ఇందవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన నేడు ఇక్కడ జరిగిన రచయితల సమావేశంలో ఈ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటయింది.

ఈ కమిటీకి కన్వీనర్‌గా శ్రీ పోతి కూచి సాంబశివరావు. అసిస్టెంటు కన్వీనర్‌గా శ్రీ పత్రేనల్లి శేషగిరిరావు వ్యవహరిస్తారు.

ప్రసంత పరిజ్ఞానాన్ని మాతృభాషలో పనికి తెలుసుకొనేహక్కు ప్రతి భారతీయ పౌరునికీ కాలికూడా ఉన్నదని ప్రొఫెసర్ అన్నారు.

ఇంగ్లీషు భాషలో 25 లక్షల పదజాలం ఉండగా హిందీలో 5 లక్షలు తెలుగులో లక్ష పదాలు మాత్రమే ఉన్నాయని ఆయన అన్నారు. సంవత్సరానికి 20 వేల చొప్పున ఇంగ్లీషులో పదాలు ఎక్కువ అవుతూ ఉంటాయని ఆయన అన్నారు

ప్రొఫెసర్ లక్ష్మీరంజనం డాక్టర్ పి. శ్రీనివాసాచారి, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని శ్రీ పోతుకూచి సాంబశివరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు

ఈ కమిటీలో శ్రీయుతులు టి. వి. భద్రిరాజు ఉప్పల రాజగోపాల కృష్ణయ్య, పి. హెచ్. లక్ష్మీనారాయణ శాస్త్రి యస్. యం. నాయక్ టి. వి. పశుపతిరావు మధుసూదన చక్రవర్తి. స్వామి అఖండానంద టి. ఎస్. జైస్వామి నవపాలి సి-గి రాయుడు నారాయణ పూర్ణచంద్ర డాక్టర్ ఎస్. వి. శర్మ ఎస్. ఎస్. శాస్త్రి మొదలైన వారుకూడా సభ్యులుగా ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల సలహా సంఘాలు

### ఏర్పాటుకు నూతన నియమావళి

హైదరాబాదు ఆగస్టు 26 [ఎ.ఎన్.ఎస్]

గవర్నమెంటు ఆస్పత్రులకు సలహా సంఘాల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన నియమావళిని రూపొందించింది.

## ప్రభుత్వ టెక్నికల్ పరీక్షా ఫలితాలు

### ప్రింటింగ్ గ్రూప్

హైదరాబాదు, ఆగస్టు 26

గత మే నెలలో జరిగిన ప్రభుత్వ టెక్నికల్ పరీక్షా ప్రింటింగ్ గ్రూప్ ఫలితాలు.

కంపోజిటర్స్‌వర్క్ లోయర్ గ్రేడు

ప్రథమ శ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి

హైదరాబాద్ కర్నూలులో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ప్రూఫ్ రీడర్స్ వర్క్: లోయర్ గ్రేడు

ప్రథమ శ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి కర్నూలు హైదరాబాద్ కేంద్రాలలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

మెషిన్ వర్క్: లోయర్ గ్రేడు

కర్నూలు హైదరాబాద్ కేంద్రాలలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

బుక్ బైండింగ్ లోయర్ గ్రేడ్

ద్వితీయ శ్రేణి

హైదరాబాద్ కర్నూలు ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

హాయ్యర్ గ్రేడ్ కంపోజిటర్స్‌వర్క్

హైదరాబాద్ ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

హాయ్యర్ గ్రేడ్ బుక్ బైండింగ్

హైదరాబాద్ ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

హాయ్యర్ గ్రేడు ప్రూఫ్‌రీడింగ్

హైదరాబాద్ కర్నూలు ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

గైకొన్న నిర్ణయంద్రష్ట్యా ఈ సమావేశంలో చర్చలు కొనసాగుతాయి.

ఇతోధికంగా మైనర్ ఇరిగేషన్ పనులను కొనసాగించవలసిందని అవసరమైన విధులను లక్ష్యంచేయగలమని కేంద్ర రాష్ట్రాలకు తెలియజేసింది.

## బొంబాయి సబర్బన్ డి. సి. సి.

### మూడు జిల్లా సంఘాలుగా విభజించాలని శ్రీసంజీవయ్య ఆదేశం

బొంబాయి ఆగస్టు 26 పి.టి.ఐ.

బొంబాయి పరిసర ప్రాంతాల జిల్లా కాంగ్రెస్ కమిటీని మూడు జిల్లా యూనిట్లుగా విభజించడానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీదామోదరం సంజీవయ్య ఒకతీర్మాన్ని సంఘాన్ని నియమించారు.

ఆ సంఘంలో కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ మహా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ సభ్యులు.

బొంబాయి పరిసర ప్రాంతాలనుంచి మూడు యూనిట్లుగా విభజించ దానికి మహా రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది. మూడు విభజితయూనిట్ల ఎన్నికలు నేడు జరుపాలని కూడా పి.సి.సి. నిర్ణయం ఎ.ఐ.సి.సి. కార్యాలయం మహా రాష్ట్ర పి. సి. సి. కి తెలియగ్రాం పంపుతూ తీర్మాన సంఘం విభజన సమస్యను పరిశీలించే వరకు ఎన్నికలు నిలిపివేయవలసిందిగా ఆదేశించింది.

## డాక్టర్ రాజేంద్రప్రసాద్ 78 వ జన్మదినోత్సవం

### సెప్టెంబరు 7 న మాజీరాష్ట్రపతికి సన్మానం జరుపుటకు నగర కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాదు ఆగస్టు 26 [ఎ.ఎన్.ఎస్]

వచ్చేనెల 7 వ తేదీన లేక వ్యూ ఆతిథ్యగృహంలో మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవం నిరాడంబరంగా జరుగుతుంది. సెప్టెంబరు 7 వ డా॥ ప్రసాద్‌కు 77 సంవత్సరాలు పూర్తిలవుతాయి.

ఆనాడు డా॥ ప్రసాద్‌కు సన్మానం జరుపుటకు నగర మునిసిపల్ కార్పొరేషన్ సాయానమా నిర్ణయించినట్టు తెలుస్తున్నది

## ఇరాన్‌కు అమెరికా సైనిక సహాయం

### త్వరలోనే కొత్తసూచనలు చేస్తామని జాన్సన్ ప్రకటన

టెహరాన్, ఆగస్టు 26 ఎ.ఎఫ్.పి.

ఇరాన్‌కు సైనిక సహాయం చేసే విషయంపై అమెరికా త్వరలో నూతన సూచనలుచేస్తుందని అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

మధ్యప్రాచ్యం పర్యటనలో మూడవ మజిలీ అయిన అంకారాకు వెళ్ళి జాన్సన్ పై ప్రకటన చేశారు

గత శుక్రవారంనాడు జాన్సన్ టెహరాన్ వచ్చాక ఇరాన్‌కు అమెరికా చెయవలసిన సైనికసహాయంపై షా మహమ్మద్ రెజారెజాపోతి తోటి ఇతర ప్రభుత్వాధికారుల తోటి జాన్సన్ చర్చలు జరిపారు.

## అరబ్ లీగ్‌కుపోటీగా మరో సంస్థ

### ఏర్పాటుకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ యత్నం

లీడుట్ ఆగస్టు 26 పి.టి.ఐ)

అరబ్ లీగ్‌కు పోటీగానుకాక ప్రత్యామ్నాయం అరబ్ ప్రజాలీగ్‌ను ఏర్పాటు చేయడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రయత్నిస్తున్నది.

అరబ్ ప్రజల సమైక్యత సోషలిజం ద్వారానే సాధించవలసి వున్నదని. అందుకు కొందరు అరబ్ పరిపాలకులు అవరోధాలను కల్పిస్తున్నారే కాని ప్రజా ప్రతినిధులు అందుకు సుముఖంగానే వున్నారని కైరోనుంచి తెలుపబడిన అధికార ప్రకటనలు తెలుపుతున్నవి.

ఏర్పాటు కానున్న అరబ్ సోషలిస్టులో అన్ని అరబ్ దేశాల ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

సర్వతంత్ర అల్జీరియా సభ్యత్వంతో అరబ్ దేశాల కూటమ్వేల్ ఏర్పాటు చేయాలన్న ఒక ప్రతిపాదన ఇటివలే చేయటం జరిగింది.

## ఒరిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయం

### గార్‌బ్రేత్ ప్రారంభోత్సవం

భువనేశ్వర్ ఆగస్టు 26

నేడు భువనేశ్వర్‌లో ఒరిస్సా వ్యవసాయ సాంకేతిక విశ్వవిద్యాలయానికి అమెరికా రాయబారి జాన్ కెన్నిత్ గాల్‌బ్రేత్ ప్రారంభోత్సవం జరుపుతూ "నేడు మనం ప్రారంభిస్తున్న ఈ సంస్థ అమెరికాలోని ల్యాండ్ గ్రాంట్ కాలేజి పద్ధతి మీద నెలకొల్పబడినందుకు మేము గర్వపడుతున్నాం" అని అన్నారు

అమెరికాలో నూరేళ్లు నిండిన ల్యాండ్ గ్రాంటు కాలేజి పద్ధతివల్ల సమకూరిన సత్ఫలితాలను గురించి ఆయన వివరిస్తూ "అమెరికాలో మొట్టమొదటి పారిగా, బహుశా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ పద్ధతివల్ల కలిగిన గురుతర మహోపకారం మేమిటంటే యూనివర్శిటీలు సమాజ జీవితంతో కాలాత్మ్యం హెచ్చేట్టుచేసి సమాజ జీవిత విశాలపట్ల యూనివర్శిటీలు కొంతవరకు బాధ్యత వహించేట్లు చేయడమని శ్రీ గాల్‌బ్రేత్ నొక్కి వక్కాణించారు.

ఈ ప్రారంభోత్సవానికి 2000 మందికి పైగా హాజరయారు. ఉత్కల్ కృషి మహా విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగింది. ఒరిస్సా గవర్నరు ఈ మాతృవిశ్వవిద్యాలయం చాన్సెలరు అయిన పై. ఎన్. సుభతంకర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బిజయానంద పట్నాయక్ ఉపన్యసించారు.

ఒరిస్సా వ్యవసాయ శాఖా మంత్రి పవిత్రమోహన్ ప్రధాన్ ప్రభృతులకు స్వాగతమిస్తూ "ప్రపంచంలో ప్రఖ్యాత ఆర్థిక శాస్త్ర కోవిదులలో ఒకరైన శ్రీ గాల్‌బ్రేత్ ప్రారంభోత్సవం జరుపుతున్న ఈ యూనివర్శిటీ మూలంగా ప్రస్తుతం ఇండియా అమెరికాలకున్న మైత్రి మరింత బలీయమైంది. ఈ మైత్రి సజావుగా జరుగుతూంటుంది" అని అన్నారు.

పశ్చిమ బెంగాల్ మిస్పూరి యూనివర్శిటీ వంటివి శుభ పంచేళలను గవర్నరు చదివి వినిపించారు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఇలా తెల్పారు; 'ఇటువంటి యూనివర్శిటీ ముఖ్యంగా జాతీయమైనటువంటిది. ఎందువల్ల నంటే మూలపట్టిన పాత పద్ధతులకు వ్యతిరేకిస్తూ ఆధునిక పద్ధతులను అనుసరించేటట్టు చైతన్య వంతులను సృష్టించడానికి ఉపకరిస్తుంది ఈ యూనివర్శిటీ"

గవర్నర్ సుభతంకర్ అధ్యక్షోపన్యాసంలో ల్యాండ్ గ్రాంట్ కాలేజి పద్ధతిలో ఉన్న వ్యయం సహాయ మార్గాన్ని మెచ్చుకొని. ఈపద్ధతిలోని లక్షణాలాల వివరించి అవరించి చూడటానికి ఒరిస్సా తలపోసినదని మాచించారు.

పశ్చిమబెంగాల్ పట్నాయక్ ఉపన్యసిస్తూ ఒరిస్సా ప్రజలకోసం కృషి చేసి తమ సమస్యల నిష్పక్షపాతాన్ని పరిష్కరిస్తూ భువనేశ్వర్ లో ఉన్న అమెరికన్ ప్రతినిధులకు ప్రశంసించారు. ఈ నూతన విశ్వవిద్యాలయ విద్యార్థులు అమెరికన్ మార్గాన్ని అనుసరించాలని ఆయన హెచ్చరించారు. వారు మన పాత సాంప్రదాయాలతో పని చేసి వంటలను వదింతలూ ఇంతలూ కూడా పండించాలని ఉద్బోధించారు. ఈ విద్యార్థులు తద్విరుద్ధంగా కాని వీయలు కాకూడదన్నారు.

రాయబారి గాల్‌బ్రేత్ తమ ఉపన్యాసంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఇలా పేర్కొన్నారు "నేను ఈ వేళ ఒక్క అడుగు ముందుకు వెళ్ళి ముఖ్యమంత్రికి ఆర్థిక మంత్రికి ఉదారులుగా ఉండవలసిందని చెప్పదలచాను. వచ్చే వెల్లో నేమి సంవత్సరాలలో నేమి మేము మా విషయం మరచిపోమని మేము కూడా ఉదారంగా ఉండడానికి ప్రయత్నిస్తామని చెప్పగోరుతున్నాను. మీకు సహాయం పడడానికై ఇక్కడకు ఇంకా హెచ్చు మంది అధ్యాపకులు ముస్తాగు వారిని పంపవలసిందని మిస్పూరి యూనివర్శిటీని ప్రార్థన పరచడానికి మాకు కించన లేకుండా ప్రయత్నిస్తాము"

రాయబారి గాల్‌బ్రేత్ ఇంకా ఇలా అన్నారు; "మీ యూనివర్శిటీకి కాస్త్ర పరిశోధనలను పెంపొందించుకొనడంలోను, ఈ రోజుల్లో విదేశ సూరత దర్శిత్వం అభివృద్ధి చేయడం క్షమమేనే వస్తువులను సేకరించుకొనడంలోను మరియు మీకు తోడ్పడుతుంటామని ప్రకటించడానికి మాకు అనుమతి ఉన్నది"

(యు. ఎన్. ఐ యస్.)

## గవర్నర్‌కు ఉర్దూసంస్థల వీడ్కోలు

హైదరాబాదు ఆగస్టు 26

ఎ. ఎన్. ఎస్.]

రాష్ట్రగవర్నర్ పదవి విరమణ చేస్తున్న శ్రీ జేమ్‌సన్ సర్దార్‌కు అంజుమన్ - ఇ - తరక్కీఉర్దూ ఇదీ శ్వాలాచాలియన్. ఉర్దూ మజ్లిస్ సంస్థల తరపున రేపు సాయంత్రం ఏ గంటలకు హిమాయత్‌నగర్ లోని ఉర్దూహాలులో వీడ్కోలు సన్మానం ఏర్పాటుచేశారు

అవ్వార్ - ఉల్ - ఉలూంకాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వయ్యద్ అలీఅయ్యర్ సభకు అధ్యక్షత వహిస్తారు.

# జాతీయ సమైక్యతా మండలి సిఫార్సులకు రాష్ట్రాల ఆమోదం

బొంబాయి ఆగస్టు 26

దేశంలోని భాషా అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణలను కల్పించే విషయంలో గణనీయమైన అభివృద్ధి పొందినిందం జరిగినదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ అన్నారు.

జాతీయ సమైక్యతపై జరిగిన కౌన్సిల్ కమిటీ ద్వితీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పై విధంగా అన్నారు.

జాతీయ సమైక్యతా మండలి సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశ ఏకాభిప్రాయాలను అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయని ఆయన అన్నారు.

"కొన్నిచోట్ల తగుచర్యలు గైకొనడం జరిగింది, మరికొన్నిచోట్ల అవసరమైన యంత్రాంగాన్ని నెలకొల్పడం జరుగుతున్నది" అని ఆయన అన్నారు.

అఖిలభారత సర్వీసులన్నిటి ఇంజనీరింగ్ అటవీ ఆరోగ్యం మూడూ శాఖ అదనంగా మరో సర్వీసు నిర్మాణకూడా ఏర్పాటు చేయడం పై రాష్ట్రాలకు కొద్ది కాలం క్రిందట సూచించడం జరిగినదని ఆయన అన్నారు. ఈ సూచనకు కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయి మరికొన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాయని ఆయన అన్నారు.

ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ మహా రాష్ట్ర ముఖ్య మంత్రులు హాజరైనారు.

నూర్పు కోవ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ పి. పి. పేస్ మాట్లాడుతూ ఆరోగ్య కారణంగా ఈ సమావేశానికి హాజరు కాలేక పోయారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ హాజరైనారు. మరో ఆహ్వానితులు శ్రీ రామ రాజ కాకా మాత్రం హాజరుకాలేదు.

ఈ కమిటీనిర్ణయాలకు పార్లమెంటు ఆమోదానికి ప్రాధాన్యత నిచ్చివలసి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు

జాతీయసమైక్యతా మండలి సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశ ఏకాభిప్రాయాలను అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయని ఆయన అన్నారు.

"కొన్నిచోట్ల తగుచర్యలు గైకొనడం జరిగింది, మరికొన్నిచోట్ల అవసరమైన యంత్రాంగాన్ని నెలకొల్పడం జరుగుతున్నది" అని ఆయన అన్నారు.

అఖిలభారత సర్వీసులన్నిటి ఇంజనీరింగ్ అటవీ ఆరోగ్యం మూడూ శాఖ అదనంగా మరో సర్వీసు నిర్మాణకూడా ఏర్పాటు చేయడం పై రాష్ట్రాలకు కొద్ది కాలం క్రిందట సూచించడం జరిగినదని ఆయన అన్నారు. ఈ సూచనకు కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయి మరికొన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాయని ఆయన అన్నారు.

ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ మహా రాష్ట్ర ముఖ్య మంత్రులు హాజరైనారు.

నూర్పు కోవ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ పి. పి. పేస్ మాట్లాడుతూ ఆరోగ్య కారణంగా ఈ సమావేశానికి హాజరు కాలేక పోయారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ హాజరైనారు. మరో ఆహ్వానితులు శ్రీ రామ రాజ కాకా మాత్రం హాజరుకాలేదు.

ఈ కమిటీనిర్ణయాలకు పార్లమెంటు ఆమోదానికి ప్రాధాన్యత నిచ్చివలసి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు

జాతీయసమైక్యతా సాధనకు గైకొనవలసిన చర్యలను అమలు పరచడానికి అత్యున్నతాధికారాలు ఈ కమిటీకి ఉన్నాయని అన్నారు.

జాతీయ సమైక్యతా మండలి నిర్ణయాలలో అమలు పరచడానికి ఇంత వరకూ గైకొనని అధికార చర్యలపై చర్చలు జరిపే నిమిత్తం రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులూ కాబినెట్ అధికారులూ ఢిల్లీలో సమావేశం కావాలని అయన సూచించారు.

ఆదేశాలపై విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాలకు కొన్ని సూచనలు చేశానని ఇంకా సమాధానాలు రావలసి ఉన్నవని ఆయన అన్నారు.

ఈ విషయంపై తుది నిర్ణయం గైకొన్న సమయంలో రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేయవలసిన అవసరం కలగవచ్చని కేంద్ర మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

(యు.యస్.ఐ)

## తూర్పుపాకిస్తాన్‌లో వరదల ఉధృతం

ఢాకా ఆగస్టు 26 (పి. టి. ఐ)

ఇదివరకెన్నడూ లేనంత పెద్ద యెత్తున బ్రహ్మపుత్రా తూర్పు పాకిస్తాన్‌లోని తదితర నదులలో వరదలు రావటం వల్ల మైమెన్‌సింగ్ జిల్లాలో సగానికు పండల చదరపు మైళ్ళ భూభాగం జలమయమైనట్టు తెలుస్తున్నది.

బోగురా రంగ్‌పూర్ జిల్లాల్లో కూడా చాలావరకుభూమిజలమయమై నట్టు తెలుస్తున్నది.

వరద బాధితులకు రక్షణ చేకూర్చడానికి సైనిక దళాలు కూడా త్వరలోనే రంగంలోకి వచ్చాయి. లాంచీలు పడవలకు వరద ప్రాంతాలకు తరలించారు.

ఇంతవరకు సహాయక తర్వాలపై ఇరవై అక్షరాలు ఖర్చు వ్యయం చేశారు.

టంగైల్ పట్టణంలో రోడ్డు బంగళాలుకూడా జలమయమై పోయాయి. రాకపోకలకు అక్కడ చిన్న పడవలే ఉపయోగిస్తున్నారు. ఫరీద్ పూర్ గోలుండూ పట్టణాలలో వరదలతో సామాన్యులు జీవిత వ్యవహారాలన్నీ ఇప్పుడు పూర్తిగా స్తంభించి పోయాయి. కాబట్టి జిల్లా అధికారులు బాధితులను సురక్షిత ప్

# పారిశ్రామికీకరణలో వివిధ రాష్ట్రాల సమానాభివృద్ధి

## జాతీయ సమైక్యతా సాధన దృష్ట్యా అత్యంత అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

మదరాసు ఆగస్టు 26 (పి. టి. ఐ.)

జాతీయ ఐక్యత పక్రమంగా ఉండాలంటే కనీసం కేంద్రం నెలకొల్పే పరిశ్రమలైనా వివిధ రాష్ట్రాలమధ్య సమపాళ్ళలో ఉండటం అవసరమని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి కానుబ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

పరిశ్రమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో తమ బాటా పరిశ్రమకులైనా తమ రాష్ట్రంలో నెలకొల్పబడలేదనీ, ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ బాడీల్ మండలి సమావేశంలో పాల్గొంటూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు.

అయితే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై యిప్పటికీ పొత్తుకాకను వర్తిస్తుందనీ ఆయన పరిపోయినవి శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు

### ఖనిజ సంపదలు

ఆంధ్ర ప్రదేశములో పరిశ్రమలైనా నెలకొల్పటానికి ఖనిజసంపదలు కొరకపోతే పరిస్థితులు అనుకూలంగా లేకున్నప్పటికి వత్యేక అభిమానం చూపమనే మేమేమీ కోరటంలేదు. సకల అవకాశాలు ఉండి నుండి పరుకులు దొరుకుతున్నప్పటికి ప్రభుత్వ రంగంలో పరిశ్రమలస్థాపనకు నిర్లక్ష్యం చెయ్యటం తమకు నచ్చలేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంపై ఆధారపడి ఉన్న రాష్ట్రం పారిశ్రామికరంగంలో యిప్పటికిన్నా పారంభ దశలో ఉన్నది. పారిశ్రామికాభివృద్ధికి ఈ రాష్ట్రం అన్ని విధాలా అనుకూలంగా ఉన్నది. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకొనటం పూర్తిగా ప్రభుత్వం మనవర్తకులపైనవే ఆధారపడి ఉన్నది.

### రాష్ట్రప్రభుత్వం ఋణపథకం

రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన పదిలోట్ల ఋణపథకాన్ని జయప్రదం చేయవలసినదిగా వ్యాపారవర్గాలకు విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొనియున్నటువంటి పరిస్థితులను శ్రీ రెడ్డి వివరించారు.

మాకు కాశ్మీరసమస్య లేదు. పరిహార్థ తగాయిదా భాషా రాష్ట్ర సమస్యలేదు మాకున్న సమస్యల్లా రాష్ట్ర అభివృద్ధియేనని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి వివరించారు తమకు శిల్పించిన సౌకర్యాలకు ఆంధ్రప్రదేశ్‌లో అల్పసంఖ్యాక వర్గాలు చాలా సంతోషంగా ఉన్నాయి.

పరిశ్రమ పరిశ్రమలలో పేద్ద పరిశ్రమ తిని పొడచూపిన కార్మిక యిబ్బందులు కూడాలేవు ఋణమంజూరు పథకాలు యోజనకే ఉపయోగించటం జరుగుతుంది. వివిధ అభివృద్ధి పథకాలను అమలు జరపటంలో ప్రభుత్వ భారంలో భాగస్వాములయే అవకాశం కూడా ప్రజలకు ఈ సందర్భంలో దొరుకుతుంది. అని శ్రీ రెడ్డి వివరించారు.

### నాగార్జునసాగర్ నిర్మాణం

నాగార్జునసాగర్ ను గురించి ప్రస్తావించి పాధ్యమైనంత త్వరలో దానిని పూర్తిచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదనుటూ రాష్ట్రానికి అదొక వరవత లాఉన్నదని ఈ పాత్రికేయుల నిర్మాణం త్వరితగతిని పూర్తి చేయడానికి రాష్ట్రప్రభుత్వం తోడ్పడాలని శ్రీ కానుబ్రహ్మానందరెడ్డి అన్నారు.

## ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు పరీక్షలు

హైదరాబాదు ఆగస్టు 25

సూపర్‌వైజర్లు ఎలక్ట్రిసిటీ యుటిలైజేషన్ ఎలక్ట్రీషియన్లు వైర్‌మన్లకు యోగ్యతా పత్రాలు జారీ చేయడానికై ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ లైసెన్సింగ్ బోర్డువారు దీక్షలను జనవరి నెలలో పరీక్షలు నిర్వహిస్తుంది.

## జర్మనీలో వృక్షాల మ్యూజియం

బాడ్ మెయిన్‌బెర్ బాడ్ ఆగస్టు 25

ఉత్తర జర్మనీలో బాడ్ మెయిన్‌బెర్ ఆరోగ్య కేంద్రంగా ప్రసిద్ధి చెందినది. ఇప్పుడు అది వృక్షముల మ్యూజియంగా రూపొందినది. ముప్పై హెక్టార్లలో పదమూడు రకాల కలప చెట్లతోనూ అనేక వనదృశ్యాలతోను ఈ మ్యూజియం అలరారుచున్నది. ప్రపంచంలో లభించు కలప రకాలు ఇచ్చట ప్రదర్శింపబడినవి. ప్రధాన్ బాల్టు సైబీరియా పామ్మెరనియా తూర్పుపశ్చిమ ఆల్పస్ ఇత్యాదిచోట వనదృశ్యాలు బాడ్ మెయిన్‌బెర్‌లో రూపొందించబడినవి. యూరపు శాఖలలో మధ్యధరా ప్రదేశమైనవనదృశ్యాలు సిరియా అమెరికను ఆసియా వనదృశ్యాలు మిసిసిపి వనదృశ్యం ఆపాసుదీవులలో దొరకు కలపరకాలు హిమాలయ ప్రాంతాలలో లభించు వన్య విశేషములను కూడ చేకూరించి ఈ మ్యూజియంలో పొదువరచారు మొత్తం ముప్పై ఆరు వేల చెట్లు మొక్కలు నాటారు

(యు. పి. యస్.

## అంబర్ నాథ్ డిఫెన్స్ ఫ్యాక్టరీలో పారాచూట్ల ఉత్పత్తికై పరిశీలన

### లోక్‌సభలో శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పి. టి. ఐ.)

అంబర్ నాథ్ డిఫెన్స్ ఫ్యాక్టరీలో పారాచూట్ ఉత్పత్తి ప్రవేశపెట్టవలసాలపై పరిశీలన జరుగుతున్నట్టు లోక్‌సభలో శ్రీ మేనన్ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ ప్రశ్నోత్తరాలకు సమాధానమిచ్చారు.

## రవాణా సౌకర్యాల అభివృద్ధికై ఉన్నతాధికార సంఘం

### శ్రీ జగజీవన్‌రామ్ ప్రకటన

కలకత్తా ఆగస్టు 26 పి.టి.ఐ.

దేశలోని రవాణా సౌకర్యాల అభివృద్ధికై ఒక అవసరాలపై పరిశీలన జరిపే నిమిత్తం ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని భారత రవాణాదారులు రవాణా అభివృద్ధి సంఘ కలకత్తా శాఖవార్షిక సర్వసభ్య సమావేశంలో నేడు ఇక్కడ ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ అన్నారు.

రవాణాకి సంఘంలోని అడ్డంకి సైనిక్ టాన్స్‌పోర్టు ఇన్-చార్జి సత్యుడుని ఈ కమిటికి అధ్యక్షులుగా నియమించడం జరిగినదని ఆయన అన్నారు.

రవాణా శాఖలో ట్రాన్స్‌పోర్టికై వివిధ ఉప సంఘాలతో బాటు ప్లానింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలిపారు.

టంకరోడ్లపై సుదూర ప్రయాణాలకు అనుగుణంగా భారీ చెయవలసిన రోడ్డు లర్కిట్ల సంఖ్యను రాష్ట్రప్రభుత్వాలతోను రైల్వే మంత్రిత్వ శాఖతోటి సంప్రదించి నిర్ణయించ వలసినదిగా కోరడం జరిగినదని శ్రీజగజీవన్ రామ్ అన్నారు

## తూర్పు పాకిస్తాన్‌లో భావే పర్యటన

### రెండువారాలపాటు జరుపగలరట

కలకత్తా ఆగస్టు 26 (పి. టి. ఐ.)

ఆచార్య వినోబాభావే తూర్పు పాకిస్తాన్ రంగపూర్ జిలాలోని అస్సాం లోని గోలక్‌గంజ్ ద్వారా సెప్టెంబరు 5వ తేదీన ప్రవేశిస్తారనీ ఆయన పాకిస్తాన్‌లో కొన్ని ప్రాంతాలలో రెండు వారాలపాటు పర్యటిస్తారనీ సర్వోదయ కార్యాలయం ద్వారా అందిన కార్యక్రమం ద్వారా తెలుస్తున్నది.

ఈ పర్యటనలో ఆయన వెంట ఆరుగురు సహచరులుఉంటారని ఈ పాదయాత్రలో ఆయనకు దుబాసీగా శ్రీమతి ఆశాదేవి ఆర్యనాయకమ్ ఉంటారు భూదాన్ వాయకులు శ్రీ భావేపశ్చిమ దినాజ్‌పూర్ జిల్లా రాధికాపూర్ గుండా సెప్టెంబరు 20 28 తేదీలమధ్య పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశిస్తారు

శాంతిని కోరుతూ, 24 పరగణాల జిల్లాలో ప్రముఖ పశ్చిమబెంగాల్ సర్వోదయ నాయకుడు శ్రీ చారుచంద్రభండారీ సాధించిన డైమండ్ హార్బర్ ఉత్సవాలపదర్శించాలని శ్రీ భావే తెల్పినట్లు కూడా తెలుస్తున్నది

## అస్సాంలో వరద బాధితుల సహాయ కార్యక్రమం

### కోటి రూపాయల గ్రాంటు కొరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

షిల్లాంగ్. ఆగస్టు 26 పి. టి. ఐ.

వరద బాధితులకు సహాయపడేందుకు గాను కోటిరూపాయలఅడ్వాన్స్ గ్రాంటు మంజూరు చేయవలసిందిగా అస్సాం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు నేడు యిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

మైదాన ప్రాంతంలోని ఆరు జిల్లాలలో వంటలకు పూర్తిగా నష్టం కలిగిందని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు.

వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం యిదివరకే 80 లక్షలు మంజూరు చేసింది.

బ్రహ్మపుత్రా నది ప్రవాహంలోనున్న చోట తగు ముఖ్య నష్టనివారణకి మొత్తంమీద వరదల పరిస్థితి యథాతథంగా ఉన్నట్టు యిక్కడకు అందిన వార్తలద్వారా తెలుస్తున్నది సైనికశాఖ నిర్వహిస్తున్న సహాయక కార్యక్రమాలు ఉచ్ఛస్థితిలో కొనసాగుతున్నవని. మణిపూర్ ఇతర వరద ప్రాంతాలకు ఆహార పదార్థాలసరఫరా ప్రారంభమైందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

వరద ప్రమాదం తీవ్రత యిన్నాళ్ళు గోహాల్‌పారా జిల్లాకే మారింది.

అక్కడ దుధీ వంతెన వరద నీటిలో తేలియాడుతూవుంది.

గోల్‌పారా సబ్ డివిజన్‌లో 60 వేల కుటుంబాలు తీవ్రంగా నష్టపడ్డాయి.

## వేంకటేశ్వర యూనివర్సిటీ అమెరికన్ సాంస్కృతికవారం

మదాసు ఆగస్టు 26

అమెరికన్ కాన్సల్ - జనరల్ డాక్టర్ కామన్ డబ్ల్యు సైమన్ తిరుపతి వేంకటేశ్వర యూనివర్సిటీలో ఆగస్టు 27 సోమవారంనాడు అమెరికన్ సాంస్కృతిక వారోత్సవాలను ప్రారంభిస్తారు. ఇంకా ఆయన గౌరవ వదర్శనానికి కళా ప్రదర్శనానికి ఫిలిం ప్రదర్శనాలకు కూడా ప్రారంభోత్సవం చేస్తారు. అమెరికా సమాచార కార్యాలయం మదాసు వారు ఏర్పాటు చేసిన ఈ సాంస్కృతిక వారోత్సవాలు ఆగస్టు 31 శుక్రవారంతో సమాప్తమవుతవి.

ఈ పారంభోత్సవం యూనివర్సిటి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వీ. పురుషోత్తం అధ్యక్షతన పెవేటు హాలులో 27 సాయంత్రం 8 గంటలకు జరుగుతుంది.

సాయంత్రం 5-45 గంటలకుమద్రాసులోని ప్రభుత్వ కళల రేఖ పనుల పాఠశాల ప్రిన్సిపాల్ కే. సి. పణిక్కర్ పెవేటు హాలులో కళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు ఈ ప్రదర్శనంలో అమెరికా ప్రకృతి సౌందర్యాన్ని చిత్రించే ప్రముఖ అమెరికన్ చిత్రకారులచే వ్రాయబడిన 80 వర్ణచిత్రాలు "ఫేస్ ఆఫ్ అమెరికా" అనే శీర్షికన మెక్‌గ్రిస్ శిల్పాలకు బహుమతి పొందిన కొన్ని ఛాయా చిత్రాలను ఏర్పాటు చేశారు. ఇండియాలో వైస్ యం సి ఏ కౌన్సిల్ సభ్యురాలుగా ఉటున్న శ్రీ గ్రేస్ వృద్ధ జనాత్మక జీవనానికి కొన్ని ముఖ్యావసరాలు అనే అంశంపై ప్రసంగిస్తారు. ఈ సందర్భంలో "కళా వారసత్వం" అనే చలనచిత్రం ప్రదర్శిస్తారు

విద్య కళలు సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన ముఖ్య సంపుటాలు గల గ్రంథ ప్రదర్శనం ఒక దాన్ని యూనివర్సిటి కాలేజీలో ఏర్పాటు చేశారు. అమెరికన్ వ్యోమగామి గ్లెన్ వ్యోమ యాత్ర శ్రీమతి జాక్లీన్ కెనెడి భారత యాత్ర ఇంకా ఇతర వైజ్ఞానిక చారిత్రక అంశాలపై ఫిలిములను యూనివర్సిటి కాలేజి సెంట్రల్ హాలులో సోమవారం నుంచి గురువారం దాకా రోజూ సాయంత్రం 6-15 గంటలకు ప్రదర్శిస్తారు.

మంగళవారం సాయంత్రం 4-15 గంటలకు ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయంలో సాంస్కృతికాధికారి జాన్. టి. రీడ్ "అమెరికన్ సాహిత్యంపై భారతీయ ప్రభావం" అనే అంశంపై యూనివర్సిటి కాలేజీ సెంట్రల్ హాలులో ప్రసంగిస్తారు. శ్రీరీడ్ సాయంత్రం 6-30 గంటలకు "సాహిత్యం సమాజం" అనే అంశంపై పెవేటుహాలులో ప్రసంగిస్తారు. ఈ సభకు గుంటూరు హిందూ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వల్లభ జోస్యుల సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో "అత్యున్నత మానవిక దళలు-రాబర్ట్ ఫ్రాస్ట్" అనే ఫిలిం ప్రదర్శిస్తారు.

బుధవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ రీడ్ ఇంగ్లీషు డిపార్ట్‌మెంటు హాలులో యూనివర్సిటి కాలేజి ఇంగ్లీషు అసోసియేషన్ కి పారంభోత్సవం జరుపుతారు. సాయంత్రం 4 గంటలకు ఆయన అమెరికా వెళ్ళివచ్చినవారి వారి సమాధికి సెంట్రల్ హాలులో పారంభోత్సవం చేస్తారు.

యోధుడు జోష్ కల్ ట్రిక్ విశ్వవిద్యాలయ విశ్వ విద్యాలయ క్రీడా మైదానంలో ట్రాక్ ఫీల్డ్ పద్దతులు ప్రదర్శిస్తారు.

బొంబాయిలోని ఇండో-అమెరికన్ అసోసియేషన్ డైరెక్టర్ డాక్టర్ పైస్కైజ్ ఏ. లోగన్ "విచ్ఛిన్నకర భేదాలు: అమెరికా అంతర్యుద్ధ ఉపన్యాసం" అనే అంశంపై సాయంత్రం 5-30 గంటలకు పెవేటుహాలులో ప్రసంగిస్తారు ఈ సందర్భంలో "అభిప్రాయ భేదాలు" వాల్ డిజెడ్, అనేఫిలిం ప్రదర్శన జరుగుతుంది.

మంగళవారం బుధవారాల్లో ఉదయం అమెరికన్ బిలియర్డ్ క్రీడా యోధుడు జోష్ కల్ బీడ్ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ట్రాక్ ఫీల్డ్ పద్దతులు ప్రదర్శిస్తారు.

గురువారంనాడు జాన్ లోగన్ అమెరికన్ చరిత్రపై కొన్ని భిన్నాభిప్రాయాలు అనే అంశంపై గోష్ ప్రారంభిస్తారు. ఈ గోష్ యూనివర్సిటి కాలేజి హస్టరి డిపార్ట్‌మెంటు హాలులో జరుగుతుంది. అమెరికా సమాచార కార్యాలయంలో కల్చరల్ ఆఫీసరు మిస్ మార్తా బరన్స్ "విశ్వవిద్యాలయ రంగస్థలం" పటులు పేక్షకులు అనే అంశంపై ప్రసంగిస్తారు ఇది సాయంత్రం 5-30గంటలకు పెవేటు హాలులో జరుగుతుంది. ఈ సందర్భంలో యూనివర్సిటి కాలేజి విద్యార్థులు ఒక నాటిక ప్రదర్శిస్తారు.

శుక్రవారం సాయంత్రం 5-30గంటలకు పెవేటు హాలులో యూనివర్సిటి వైస్-ఛాన్సెలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు స్వాగతోపన్యాసమిస్తారు. అమెరికా సమాచార కార్యాలయం (మద్రాసు) డైరెక్టర్ శ్రీ రంబో ఫెబిస్ అధ్యక్షత వహిస్తారు.

## సూపర్ సానిక్ విమానాల అభివృద్ధికి ప్రయోగాలు

### లోక్‌సభలో శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పి. టి. ఐ.)

బెంగుళూరు హిందుస్థాన్ ఏరోస్ కంపెనీ వారు రూపొందించిన సూపర్ సానిక్ జెట్ విమానాల అభివృద్ధికై భారీ ఎత్తున ప్రయోగాలు జరుగుతున్నాయని లోక్‌సభలో నేడు రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ తెలిపారు.

ఈ అభివృద్ధితో పాటే విమానాల ఉత్పత్తి కూడా అనుకొన్న విధంగా సాగుతున్నదని శ్రీ డి. పి. శర్మ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

## తూర్పు పాకిస్థాన్‌లో వరదలు

వందలాది ప్రజలు నిరాశ్రయులయినారని పంటలు ధ్వంసమయినాయని వారలు

ఢాకా ఆగస్టు 26 (రాయిటర్)

తూర్పు పాకిస్తాన్‌లో వరదలవల్ల వందలాది ప్రజలు నిరాశ్రయులై వారనీ ఇంత వరకూ ఆరుగురు పిల్లలు ఇద్దరు పెద్దవారు వరదలో కొట్టుకొని పోయారనీ వార్తలువచ్చాయి. పశువులన్నీ నీటిలో కొట్టుకపోయాయనీ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయనీ కూడా తెలుస్తున్నది

ఒక ప్రాంతంలో వరదలో చిక్కుకొన్న కొంతమంది ప్రజలను మెరక ప్రాంతానికి తెచ్చారు. మిగిలిన వారిని అధికారులు ఎర్పాటు చేసిన సహాయక కేంద్రాలకు తెచ్చారు.

బోగ్రాలో 500 ఇళ్లుకూలిపోయాయనీ చాలా ప్రాంతాలలో పంటలు ధ్వంసమయినవనీ బోగ్రా జిల్లాలో పర్యటించివచ్చిన పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ మహమ్మద్ అలీ తెలిపారు.

## ఆహార పదార్థాల కల్తీ నేరాలకు జరిమానాలు

హైదరాబాదు ఆగస్టు 26

కల్తీపాలను అమ్మినవేరానికి సరూర్ నగర్ నివాసి ఈశ్వరయ్య అనే వ్యక్తికి నగర మేజిస్ట్రేటు నిన్న 100 రూపాయల జరిమానా విధించారు.

కల్తీ నూనె అమ్మినందుకు హైదరాబాదులోని నూనె వ్యాపారస్తులపున్నా బాయికి రు. 50లుక వి పెరుగును అమ్మినందుకు లకడీకాపూల్ వెంకటేశ్వర లాడ్జి ప్రొప్రైటర్ రామస్వామికి రు 25లు జరిమానాలను విధించారు పై నేరాలను హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్యశాఖ సిబ్బంది పట్టుకొన్నారు.

(ఎ. ఎస్. యస్.)

## 'మానవయత్న లోపమే కారణం'

### అమృత్‌సర్ - హౌరా మెయిల్ ప్రమాదవిచారణలో హేచ్ యన్. సన్యాల్ అభిప్రాయం

పాట్నా ఆగస్టు 26 (పి. టి. ఐ.)

గత జూలై మాసాంతాన ధూమరావ్ వద్ద అమృత్‌సర్ - హౌరా మెయిల్ కు జరిగిన ప్రమాదానికి మానవయత్న లోపమే కారణమని విద్యాసంబంధ చర్యబాదని ఈ సంఘటనపై విచారణ జరుపుతున్న రైల్వే సంఘం ఎదుట భారత ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ శ్రీ హెచ్. యన్ సన్యాల్ చెప్పారు

ఈ ప్రమాదంలో మొత్తం 74 మంది మరణించారు.

## వీలునామాలో నేత్రాలు

సింహళం ఆగస్టు 26 పి. టి. ఐ.

చనిపోయిన తరువాత తమ నేత్రాలను దానం చేయడానికి సింహళ గవర్నర్ జనరల్ విలియం గోపల్లవ అంగీకరించారు ఆయన నిన్న ఒక అంగీకార పత్రానికి సంతకం చేశారు

గోపల్లవ సతీమణి తమ నేత్రాలను కూడా దానం చెయడానికి అంగీకరించినందున ఆమె సంతకం చేయించడానికి ఆయన మరొక అంగీకార పత్రాన్ని కోరారు.

సింహళ నేత్రదాన సంఘపు అధ్యక్షుడు వంటి ఆరోగ్య సంఘ నేత్ర దానోద్యమానికి ప్రారంభోత్సవం చేసే సందర్భంలో గవర్నర్ జనరల్ ఈ అంగీకార పత్రంపై సంతకంచేశారు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastri.

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మండ్లోయ్ ప్రభృతుల ప్రతిమల దహనం

### ఇండోర్‌లో ప్రదర్శనలు

ఇండోర్. ఆగస్టు 26 [పి.టి.ఐ]

మనూరు వేయిమంది విద్యార్థులు నిన్న ఉజయినీలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎన్. మండ్లోయ్ విద్యామంత్రి శ్రీ డాక్టర్ యన్.డి. శర్మ బొమ్మలను తగులబెట్టారు.

ఉజ్జయినీలో మెడికల్ ఇంజనీరింగ్ వ్యవసాయ కళాశాలలను నెలకొల్పవలసిందిగా నినాదాలుచేస్తూ పట్టణ వీధులగుండా ఊరేగింపు జరిపి సాయంత్రం షహీద్ చౌక్‌లో ఈ ప్రతిమాదహన కార్యక్రమం జరిపారు ఉజ్జయిని విద్యార్థులు.

శవదహనానికి పోతున్నప్పుడు వీనుకుపొయ్యే కుండలను విద్యార్థులు నెత్తులపైన పెట్టుకొని ఊరేగింపు పొడుగునా వెళ్ళి మంత్రుల బొమ్మలకు నిప్పంటించటంతోటే వాటిని వగులగొట్టివేయటం మొదలు పెట్టారు.

అంతకుముందు విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం ముందుకూడా ప్రదర్శనం జరిపి తమకోర్కెల పత్రాన్ని కలెక్టర్ కుజదలేశారు. వారికోర్కెలను ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ వాగ్దానం చేశారు.

ఉజ్జయినీలో పాంతేకిక కళాశాలల ఏర్పాటుకు అన్ని రాజకీయ పక్షాలు సంస్థలు కలిసి సమిష్టి కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

తమ కోర్కెను ప్రభుత్వంచేత అంగీకరింప చేయటానికి విద్యార్థి కార్యాచరణ సంఘం ఆదేశాన్ని పురస్కరించుకొని సమారు అయిదు వేలకుపైగా విద్యార్థులు కాలేజీల నుండి గైర్ హాజరైనారు.

సమష్టి కార్యాచరణ సంఘం అభ్యర్థనమను ప్రభుత్వం జాతరు చేయనిపక్షంలో నిరవధికంగా పాఠాలు వదిలివేయటానికి పూనుకుంటానని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ జోషి ప్రకటించారు.

ఉజయిని కాంగ్రెస్ వాదుల ప్రతినిధిసంఘం ముఖ్యమంత్రిని ప్రణాళిక అభివృద్ధిశాఖలమంత్రిని కలుసుకొని అఖిలపక్ష కార్యాచరణ సంఘం అభ్యర్థనలు అందజేశారు.

శ్రద్ధగా విషయాన్ని పరిశీలిస్తానని వెల్లడి ఐరు మొదటివారంలో ఉజ్జయినీకి వస్తానని ముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకులకు తెలిపారు.

## పశ్చిమ న్యూగినీలో సమితి పరిశీలకుల పర్యవేక్షణ

హోలాండియా ఆగస్టు 26 [రాయిటర్]

ఈనెల 18 వ తేదీన యుద్ధవిరమణ అమలులోకి వచ్చినప్పటినుంచీ పశ్చిమ న్యూగినీలో ప్రవేశించినట్టు చెప్పబడుతున్న ఇండోనీషియన్ దళాలను నిరోధంలోకి తీసుకొనడంలోడచ్ అధికారుల చర్యలపై పర్యవేక్షణ జరిపేనిమిత్తం ఇద్దరు సమితిసైనిక పరిశీలకులు నేడు ఇక్కడనుంచి బయలు దేరారు.

గత సోమవారంనాడు సుమారు 80 మంది సైనికులు జలాంతర్గామి నుంచి తీరానికి దిగినట్టు సాక్ష్యం సూచిస్తున్నదని ఈ ప్రాంతంలో సమితి ప్రభావ పరిశీలకుడు ఎలాఫ్ మెలిక్ పేర్కొన్నాడు.

సైనికులను స్వాధీన పరచుకొన్న తర్వాత వారిని ఇండోనీషియాకు తిప్పి పంపివేస్తారని ఆయన చెప్పాడు.

డి యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్ రిజిస్టర్డ్ కార్యాలయం: 2 ఇండియా ఎక్స్‌ఛేంజ్ ప్లేస్. కలకత్తా-1.

ప్రకటన

శ్రీ చివుకుల రామకృష్ణయ్య గారి పేరిట రిజిస్టరు గావబడి ఉన్నది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క నె 875826-875830 నెంబర్లతో 5 షాటాలకు గల షాటా సర్టిఫికేటు నెం. 12889 పోయినదని తెలియవచ్చింది. ఎవరు షాటాలపై ఎవరికైనా హక్కులున్నట్టయితే షాటాని ఈ ప్రకటన వెలువడిన తేదీనుంచి ఒక నెల రోజులలోగా మాకు తెలియజేస్తూ ఆధేపణ తెలుపని పక్షంలో మరొక డ్యూప్లికేటు సర్టిఫికేటు జారీ చేయబడుతుందని ఈ ప్రకటన మూలంగా తెలియజేయడమైనది.

కలకత్తా ఎస్. టి పదాలిపన్ 1962 ఆగస్టు 18 జనరల్ మేనేజర్

# $4\frac{1}{2}$ శాతం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం 1974.

## అమ్మకం వెల రూ. 99-50 శాతం

## 1962 ఆగస్టు 27 వ తేదీన ప్రారంభం

దాదాపు రూ. 10 కోట్లు వసూలు అయిన వెంటనే మొట్టమొదట ప్రకటన వెలువడినదే దుల స్వీకారాన్ని అపివేయడం జరుగుతుంది అయితే ఎట్టి పరిస్థితులలోను 1962 సెప్టెంబరు 1 వ తేదీన వనివేళల తర్వాత దుల స్వీకారం జరుగదు.

ఆ. బెంగుళూరు బొంబాయి. కలకత్తా మద్రాసు నాగపూర్, న్యూఢిల్లీలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, ఆ. పాట్నాలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను ఇ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వవ్యవహారాలను నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు బ్రాంచీలలోను. ఈ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు శాఖలు లేని చోట్లలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోను ఉ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలు లేనిచోట్లలో ప్రభుత్వ ట్రజరీలు సబ్ ట్రజరీలలోను దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పైన పేర్కొన్న కార్యాలయాలలోగాని లేదా శాఖలలోగాని, లేదా పదైన ట్రజరీలో గాని, సబ్ ట్రజరీలోగాని తెలుసుకొనవచ్చును.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పైన పేర్కొన్న కార్యాలయాలలోగాని లేదా శాఖలలోగానీ, లేదా పదైన ట్రజరీలో గానీ, సబ్ ట్రజరీలోగానీ తెలుసుకొనవచ్చును.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

### పబ్లిక్ వర్క్స్ శాఖ

### చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొన్న పనులకై పబ్లిక్ వర్క్స్‌శాఖ కంట్రాక్టర్లనుంచీ, ప్రసిద్ధ ఫర్ముల నుంచి సీలువేసిన టెండర్లు కోరబడుతున్నాయి

| క్రమ సంఖ్య | పనిపేరు | కంటాక్టు మొత్తం | బయానా ధరావు | టెండరు పత్రాల ఖరీదు | కంటాక్టు స్వభావం | పని పూర్తి చేయవలసిన గడువు |
|---|---|---|---|---|---|---|
| 1. | కవాడిగూడలో ఇయస్.ఐ. డిస్పెన్సరీ మొదటిఅంతస్తులో పబ్లిక్ దిగృహాలు కవాడిగూడ జి. ఎఫ్. లో బంట్రోతుల కొరకు మూడు ఇండ్ల నిర్మాణం. | 1 19 000 | 2 975/- | రు. 12 25 | శె 2 పిస్ వర్క్ | ఎనిమిది నెలలు. |

1. టెండర్లు 1962 సెప్టెంబరు 21వ తేదీ సాయంత్రం 3-30 గంటలవరకు స్వీకరించబడతాయి.
2. టెండర్లను 1962 సెప్టెంబరు 21వ తేదీ సాయంత్రం 4గంటలకుయీ క్రింద సంతకం చేసినవారు తెరుస్తారు.
3. రేట్ షెడ్యూలు స్పెసిఫికేషన్లతో సహా ఫారములు 1962 సెప్టెంబరు 10వ తేదీనుంచి 1962 సెప్టెంబరు 18వ తేదీ [రెండురోజులు కలుపుకొని] వరకు ఆఫీసు తెరిచివుండే రోజులలో, పనివేళలలో విక్రయించబడతాయి.
4. ఈ పనిని అగ్రిమెంటు కాదుపై సంతకం చేసిన తేదీ లగాయతు పైన పేర్కొన్న గడువులోపుగా పూర్తి చేయవలసి ఉంటుంది.
5. ఆదాయపు పన్ను క్లియరెన్సుసర్టిఫికెట్లను జాబితా చేసిన కంటాక్టర్లు మాత్రమే యీ పనులకు టెండర్లు వేయుటకు అర్హులు.
6. మధ్యవర్తి డిపెర్ట్ స్టాండర్డు స్పెసిఫికేషన్లనవసరి చి యీ పనిని నిర్వహించాలి.
7. ఈ పనులకు టెండర్లు పంపదలచిన నగరం వెలుపలి కంటాక్టర్లు తాము పశాలంలో నిశ్చయంగా టెండరు పత్రాలు పొందునట్లు చూచుకోవాలి. టెండర్లు పోస్టుద్వారా చేరడంలో ఒక వేళ ఏమైనా ఆలస్యం జరిగితే అందుకు ఈ కార్యాలయం అమోదించదు.
8. పైన పేర్కొన్న బయానా మొత్తాన్ని వాణిజ్య ట్రెజరీలో "ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. హైద్రాబాదు బిల్డింగ్స్ డివిజన్" పేర దిగువ పద్దుకు జమకట్టి చలానాల రూపేణ టెండరుతో జతపరచాలి. "మేజర్ హెడ్"పి. డిపాజిట్లు అడ్వాన్సులు పి II పబ్లిక్ ఉండవి అడ్వాన్సులు. మైనర్ హెడ్. డిపార్ట్‌మెంటల్. జుడిషియల్ డిపాజిట్ల పద్దుకు ఇతర డిపాజిట్లు ఎగిక్యూటివ్ ఇంజనీర